# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మనసేత్రం

Follow

పేజీలు 7

గురువారం, జూన్ 8, 2023

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## మాగుంట రాఘవకు బెయిల్



**న్యూఢిల్లీ, జూన్ 7, (వాయిస్ టుడే):** వైఎస్ఆర్‌సీపీ ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి కుమారుడు మాగుంట రాఘవరెడ్డికి ఢిల్లీ లిక్కర్ స్కాంలో బెయిల్ లభించింది. తన భార్య ఆరోగ్యం బాగో లేదని ఆమెను చూసుకోవాలని పిటిషన్ దాఖలు చేయడంతో రౌస్ అవెన్యూ కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. రెండు వారాల పాటు బెయిల్ అమల్లో ఉంటుంది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో మరో కీలక నిందితుడు శైన శరత్ చంద్రారెడ్డి కూడా తన భార్యకు అనారోగ్యం కారణంగా మధ్యంతర బెయిల్ తీసుకున్నారు. తర్వాత అప్రూవర్ గా మారారు. మాగుంట రాఘవ ఢిల్లీ లిక్కర్ స్కాంలో కీలక పాత్ర పోషించారని ఈడీ ఆరోపిస్తోంది. బాలాజీ గ్రూపు యజమానిగా ఉన్న మాగుంట రాఘవకు... ఇండో స్పిరిట్ కంపెనీలో భాగస్వామ్యం ఉందని ఈడీ చార్జిషీట్లలో కోర్టుకి తెలిపింది.

## రైతులకు కేంద్రం శుభవార్త



**న్యూఢిల్లీ, జూన్ 7, (వాయిస్ టుడే):** ఖరీఫ్ పంటలపై కనీసమద్దతు ధర (ఎం ఎస్పీ) పెంచుతూ కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్ష తన సమావేశమైన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీఈఏ) సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ వెల్లడించారు. పెసర పంటకు 10.4%, వేరుశెనగ 9%, నువ్వులు శాతం, వరి 7%, సోయా బీన్, రాగులు, జొన్న, పొద్దు తిరుగుడు పంటకలకు సుమారుగా 6-7 శాతం చొప్పున 2023-2024 ఆర్థిక సంవత్సరానికి ఎంఎస్పీని పెంచుతూ కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. 2023-24 మార్కెటింగ్ సీజన్ కోసం ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధర పెంపునకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని,

- మిగతా 2వ పేజీలో

# వ్యతిరేఖ కూటమిలో కాంగ్రెస్ ఉంటేనే..!



### బీజేపీ వ్యతిరేక కూటమిలో కాంగ్రెస్ ఉండాల్సిందే
### అన్ని ప్రాంతీయ పార్టీల ఆలోచన ఇదే
### కర్నాటకలో కనిపించిన సీన్
### తాజాగా నితీశ్ ఎపిసోడ్‌తో స్పష్టం

**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో ఒకవైపు.. కాంగ్రెస్ వ్యతిరేక పక్షాలన్నీ ఏకమవుతున్న తరుణంలో.. జాతీయ రాజకీయాల్లో మాత్రం ఇందుకు భిన్నమైన పరిస్థితి కనిపిస్తుండడం విశేషం. కాంగ్రెస్ లేనిదే వ్యతిరేక కూటమి సాధ్యం కాదని జాతీయ స్థాయిలో అభిప్రాయా లు వినిస్తున్నాయి. జాతీయ స్థాయిలో బీజేపీ వ్యతిరేక కూటమి కట్టేందుకు అన్ని పార్టీలు ప్రయత్నాలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ కూటమిని నడిపించే బాధ్యత ఎవరిదనే విషయం పక్కనబెడితే.. సదరు పార్టీల న్నీ కూడా.. ఈ కూటమిలో కాంగ్రెస్ ఉంటేనే బాగుం టుందనే తీరులో స్పందిస్తుండడం విశేషం.

తాజాగా.. బీహార్ సీఎం ఈ నెల 12 నిర్వహించనున్న విపక్ష పార్టీల సమావేశం రద్దవడం ఇందుకు మరో ప్రత్యక్ష నిదర్శనంగా కనిపిస్తోంది. ఆయన బీజేపీ వ్యతిరేక పార్టీలతో సమావేశం నిర్వహించాలని.. ఇందులో బీజేపీ వ్యతిరేక కూటమిని బలోపేతం చేయాలని నిర్ణయించారు. అయితే.. ఇందులో కాంగ్రెస్ పార్టీ నేతలకు సముచిత ప్రాధాన్యం ఇవ్వలేదనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. దీంతో కాంగ్రెస్ పార్టీ.. సమావేశానికి రామని స్పష్టంగా చెప్పకుండానే.. వేదిక మార్చాలని పేర్కొంది. ఈ విషయం తెలుసుకున్న ఇతర విపక్షాలు కాంగ్రెస్ లేకుండా ఈ కూటమి సమావేశంతో ఒరిగేందేం లేదనే భావనతో ఉన్నట్లు తెలుస్తోంది. ఆ పార్టీలు కూడా సమావేశానికి రాలేమని పేర్కొనడంతో నితీశ్ తలపెట్టిన సమావేశం రద్దయింది. అంటే.. జాతీయ స్థాయిలో విపక్ష కూటమిలో కాంగ్రెస్ ఉండాల్సిందే అనే ఆలోచనతో పలు పార్టీలు ఉన్నట్లు స్పష్టమవుతోంది.

### కర్నాటక.. ప్రమాణ స్వీకారంలో ప్రత్యక్షం

జాతీయ స్థాయిలో విపక్ష కూటమి బాధ్యతలను కాంగ్రెస్‌కు అప్పగించాలనేది ఇతర పార్టీల ఆలోచన అనే విషయం కర్నాటక సీఎం ప్రమాణస్వీకార సభలో సాక్షాత్కరించింది. తమిళనాడు సీఎం స్టాలిన్, జార?ండ్ సీఎం హేమంత్ సోరెన్, శరద్‌పవార్ వంటి హేమాహేమీ నేతలు హాజరైన విషయం

- మిగతా 2వ పేజీలో

## మరో 3 రోజులు వానలు



**హైదరాబాద్, జూన్ 7, (వాయిస్ టుడే):** నైరుతి రుతుపవనాలు రాగల 48 గంటల్లో కేరళలో ప్రవేశించే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. మూడు రోజులు తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈరోజు కొన్ని జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్ జిల్లాల్లో వడగళ్ల వాన కురుస్తుందని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. రేపు ఆదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాలకు వడగళ్ల వాన హెచ్చరికలు జారీ చేశారు.ఇక 9వ తేదీన ఆదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాపల్లి, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో పలుచోట్ల వడగళ్ల వాన కురుస్తుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. అలాగే పలు జిల్లాల్లో

- మిగతా 2వ పేజీలో

## తెలంగాణ అకడమిక్ క్యాలెండర్ విడుదల




**హైదరాబాద్, జూన్ 7, (వాయిస్ టుడే):** తెలంగాణలోని పాం‌శాలలకు సంబంధించిన 2023-24 విద్యాసంవత్సరానికి సంబంధించిన అకడమిక్ క్యాలెండర్‌ను ప్రభుత్వం జూన్ 6న విడుదల చేసింది. రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో 1 నుంచి 10వ తరగతు లకు కొత్త అకడమిక్ క్యాలెండర్ వర్తిం చనుంది. ఈ అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం.. ఈ విద్యాసం వత్సరంలో మొత్తం 229 రోజులు స్కూళ్లు పని చేయనున్నాయి. స్కూళ్లు జూన్ 12న ప్రారంభమై.. ఏప్రిల్ 23న ముగియనున్నాయి. అంటే ఈ విద్యాసంవత్సరంలో మొత్తం 229 రోజులపాటు పాఠశా లలు పనిచేయనున్నాయి.ఈ మేరకు పరీక్షల క్యాలెండర్‌కు సంబం ధించి ప్రాజెక్ట్ డైరెక్టర్‌కు, ఎస్‌సీఈఆర్టీ డైరెక్టర్‌కు, మోడల్ స్కూళ్ల డైరెక్టర్‌కు, ప్రభుత్వ ఎగ్జామినేషన్స్ డైరెక్టర్‌కు, ఎస్ఐఈటీ డైరెక్టర్‌కు, గురుకుల విద్యాలయాల డైరెక్టర్‌కు, హైదరాబాద్, వరంగల్ రీజినల్ జాయింట్ స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్లకు, రాష్ట్రంలోని అన్ని జిల్లాల డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషన్ అధికారులకు.. డైరెక్టర్ ఆఫ్ స్కూల్

- 2లో

## లూప్‌లైన్‌లోకి వెళ్లడమే ప్రమాదానికి కారణం




**భువనేశ్వర్, జూన్ 7, (వాయిస్ టుడే):** ఒడిశా రైలు ప్రమాదం ఎలా జరిగిందనే విషయంలో ఇప్పటికే చాలా వాదనలు వినిపించాయి. "కారణమేంటో గుర్తించాం" అని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ చెప్పారు. కానీ...అదేమిటన్నది మాత్రం రివీల్ చేయలేదు. ప్రాథమిక విచారణలో "సిగ్నల్ ఫెయిల్యూర్" అని తేలినట్టు అధికారులు వెల్లడించారు. ఇప్పుడీ వాదననీ కొందరు అధికారులు కొట్టి పారేస్తున్నారు. ఓ సీనియర్ రైల్వే ఇంజినీర్ కీలక విషయాలు చెప్పారు. "జాయింట్ ఇన్‌స్పెక్షన్ రిపోర్ట్"ని వివరించారు. మెయిన్‌లైన్‌లో వెళ్లేందుకు మాత్రమే కోరమాండల్ ఎక్స్‌ప్రెస్‌కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని తేల్చి చెప్పారు. కానీ... లోకోపైలట్ ఉన్నట్టుండి లూప్‌లైన్‌లోకి వెళ్లాడని అంటున్నారు ఆ అధికారి. డేటాలాగర్‌ని పరిశీలించిన తరవాతే ఓ ధ్రువీకరణకు వచ్చినట్టు తెలిపారు. అంటే సిగ్నలింగ్ సిస్టమ్‌ని మానిటర్ చేసే మైక్రోప్రాసెసర్ బేస్ట్ సిస్టమ్. సిగ్నలింగ్‌కి సంబంధించిన ప్రతి డిటెయిల్ ఇందులో రికార్డ్ అవుతుంది. ఇప్పటికే దీనిపై ఓ కమిటీ విచారణ జరుపుతోంది. ఈ కమిటీలో మొత్తం నలుగురు సభ్యులున్నారు. వీరిలో ముగ్గురు "సిగ్నలింగ్ సిస్టమ్ లోపమే" అని చెబుతున్నారు. ఒకరు మాత్రం "ఈ వాదన కరెక్ట్ కాదు" అని అంటున్నారు. మాత్రమే సిగ్నల్ వచ్చిందని స్పష్టం చేస్తున్నారు. "సిగ్నలింగ్ సిస్టమ్‌లో రెండు సినారియోలు ఉంటాయి. ఒకటి రివర్స్ కండీషన్, మరోటి నార్మల్ కండీషన్. ఓ ట్రైన్ లూప్‌లైన్‌లోకి రావాలంటే రివర్స్ కండీషన్ పెడతారు. మెయిన్ లైన్‌కి వెళ్లాలంటే నార్మల్ సిగ్నల్ ఇస్తారు. కానీ...ఇక్కడ జరిగింది వేరు. కోరమాండల్ ఎక్స్‌ప్రెస్‌కి "నార్మల్" సిగ్నల్ ఇచ్చినా లూప్‌లైన్‌లోకి వచ్చింది. లూప్‌లైన్‌లోకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారన్న వాదనలో నిజం లేదు"ఈ ఘటనలో 288 మంది ప్రాణాలు కోల్పోగా.. అందులో కనీసం 40 మంది ప్రయాణికులు కరెంట్ షాక్ వచ్చే చనిపోయినట్లు అధికారులు

- మిగతా 2వ పేజీలో

## తిరుమలలో వివాదాస్పదంగా మారిన కృతి సనన్, ఓం రౌత్ ప్రవర్తన



**తిరుమల, జూన్ 7, (వాయిస్ టుడే):** 'ఆదిపురుష్' చిత్ర దర్శకుడు ఓం రౌత్, హీరోయిన్ కృతి సనన్ తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్నారు. అక్కడ వాళ్ళ ప్రవర్తన వివాదాస్పదంగా మారింది. తిరుమల శ్రీవారి ఇవాళ ఉదయం 'ఆదిపురుష్' చిత్ర బృందం దర్శించుకుంది. చిత్ర దర్శకుడు ఓం రౌత్, సీతాదేవి పాత్రలో నటించిన కథానాయిక కృతి సనన్ ఏడు కొండల వెంకటేశ్వర స్వామి వారి అర్చన సేవలో పాల్గొన్నారు. స్వామి వారి పాదాల చెంత మంగళవారం సాయంత్రం సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ జరిగిన విషయం తెలిసిందే. నేడు ఉదయమే స్వామి వారి ఆశీస్సుల కోసం దర్శకుడు, హీరోయిన్ ఇతరులు వచ్చారు. స్వామి వారి దర్శనం అనంతరం ఆలయం

- మిగతా 2వ పేజీలో

## కాళేశ్వరం చంద్రశేఖర్ రావుగా మారింది తెలుసా



**హైదరాబాద్, జూన్ 7, (వాయిస్ టుడే):** కేసీఆర్? అంటే అందరూ కల్వకుంట్ల చంద్రశేఖర్?అనేవారని ఇప్పుడు కాళేశ్వరం చంద్రశేఖర్? అంటున్నారని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ప్రపం చంలోనే అతి పెద్ద లిఫ్ట్? ఇరిగేషన్? ప్రాజెక్ట్?గా కాళేశ్వరం ఘనత కెక్కిందని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వానికి ఎన్ని విన్న పాలు చేసినా ప్రాజెక్టుకి నిధులు, జాతీయ హోదా ఇవ్వక పోవడం సిగ్గు చేటని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్? పాలనలో కాలువలు తవ్వి రూ.వేల కోట్లు దోచుకునే వారని అలాంటి వ్యక్తులు కాళేశ్వరంపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ఆక్షేపించారు. తెలంగాణ దశాబ్ది

- 2లో

## ములుగు జిల్లాల్లో కేటీఆర్ అభివృద్ధి పనులు




**వరంగల్, జూన్ 7, (వాయిస్ టుడే):** రపాలక, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ములుగు జిల్లాలో పర్యటిస్తున్నారు. దశాబ్ది ఉత్స వాల్లో భాగంగా రూ.150 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మంత్రి మహమూద్ అలీతో కలిసి హెలికాప్టర్‌లో ములుగు ప్రభుత్వ డిగ్రీ కలా శాలకు చేరుకున్న కేటీఆర్‌కు మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్ స్వాగతం పలికారు. డిగ్రీ కళాశాల సమీపంలో ఉన్న సమీకృత కలెక్టరేట్ బవన సముదాయానికి దాని పక్కనే రూ.38.50 కోట్లతో నిర్మించనున్న జిల్లా సమీకృత కలెక్టరేట్ భవన సంఘం, జిల్లా పోలీసు కార్యాలయ భవనాలకు శంకుస్థాపన చేశారు. అలాగే ఇటీవలే నిర్మించిన 5 మోడల్ పోలీస్ స్టేషన్లను(ములుగు, పేరూరు, వాజేడు, మేడారం, కన్నాయి గూడెం) నేడు ప్రారంభించారు. ప్రభుత్వ కార్యాలయాల పక్కా భవనాలు, మోడల్ బస్టాండ్ సముదాయానికి, సేవాలాల్ భవనానికి సైతం శంకుస్థాన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు మహమూద్ అలీ, ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, చీఫ్ విప్ వినయ్ భాస్కర్, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ కవిత, ఎమ్మెల్యే సీతక్క తదితరులు పాల్గొన్నారు. ములుగు జిల్లా కేంద్రం నుంచి రామప్ప దేవాలయానికి చేరుకొని శిల్ప సందపను తిలకించి రుద్రేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. రామప్ప చెరువు కట్ట వద్దకు చేరుకొని తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సావల్లో భాగంగా సాగునీటి ఉత్సవాలను ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం

## ముందస్తు లేదు క్లారిటీ ఇచ్చిన జగన్



**విజయవాడ, జూన్ 7, (వాయిస్ టుడే ):** ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశంలో నిర్ణయాలు తీసుకున్న తర్వాత మంత్రులతో సీఎం జగన్ మాట్లాడారు. ఈ సందర్భంగా ముందస్తు ఎన్నికలంటూ బయట జరుగుతున్న ప్రచారాన్ని కొంత మంది మంత్రులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. అయితే షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలకు వెళ్ళనున్నట్టుగా జగన్ వారికి తేల్చి చెప్పారు. ముందస్తు ఎన్నికలకు జగన్ వెళ్లే అవకాశం ఉందని జరుగుతున్న ప్రచారం అంతా రాజకీయమేనని.. పట్టించుకోవద్దని స్పష్టం చేసినట్లుగా తెలుస్తోంది. ఎన్నికలు మరో తొమ్మిది నెలల్లో ఉన్నాయని.. కష్టపడితే మళ్లీ మనమే అధికారంలోకి వస్తామని మంత్రులకు జగన్ తెలిపారు. తొమ్మిది నెలల పాటు కష్టపడండి.. మిగిలినది తాను చూసుకుంటానని మంత్రులకు జగన్ భరోసా ఇచ్చారు. చంద్రబాబు మేనిఫెస్టో విషయంలో ఎవరూ స్పందించవద్దని సీఎం జగన్

- మిగతా 2వ పేజీలో

## చట్ట ప్రకారమే మార్గదర్శిలో సోదాలు




**విజయవాడ, జూన్ 7, (వాయిస్ టుడే):** ఖాతాదారుల ప్రయో జనాలే లక్ష్యంగా మార్గదర్శి చిట్‌ఫండ్ కేసులో విచారణ జరుగుతుందని తెలిపారు ఏపీ సీఐడీ అడిషనల్ ఎస్పీ రవికుమార్. ఎవరినీ ఇబ్బంది పెట్టే ఉద్దేశం లేదని అన్నారు. మార్గదర్శి చిట్‌ఫండ్ ఎండీ శైలజను మంగళవారం సుదీర్ఘంగా విచారించిన సీఐడీ... పలు కోణాలు ప్రశ్నలు వేసింది. తాము ఇబ్బంది పెట్టేందుకు ఈ విచారణ చేస్తున్నట్టు తమపై ఆరోపణలు రావడంపై అధికారులు మీడియా సమావేశం నిర్వహించారు. మార్గదర్శి కేసులో చట్టానికి లోబడే దర్యాప్తు సాగుతుందన్నారు రవికుమార్. ఎవరిని ఇబ్బంది పెట్టే ఉద్దేశం తమకు లేదని అలా ఉన్నట్టు ప్రచారం చేయడం బాధాకరమన్నారు. విచారణకు మార్గదర్శి యాజమాన్యం సరిగా స్పందించడం లేదని ఆరోపించారు. చట్టాలు ఉల్లంఘించినట్టు ఆధారాలు దొరికాయన్నారు. నిజాలు రాబట్టేందుకు ఎన్నిసార్లైనా

- మిగతా 2వ పేజీలో

## రెండేళ్లలో సంగమేశ్వర ఎత్తిపోతల పూర్తి



**మెదక్, జూన్ 7, (వాయిస్ టుడే ):** రెండేళ్లలో సంగమేశ్వర ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి రైతులకు సాగునీరందిస్తామని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. సంగా రెడ్డి జిల్లా మునిపల్లి మండలం చిన్న చల్మేడలో సంగమేశ్వర ఎత్తిపోతల పథ కానికి భూమిపూజ చేశారు. అనం తరం మంత్రి మాట్లాడుతూ తెలంగాణ వచ్చి పది సంవత్సరంలో అడుగు పెట్టిన సందర్భంగా 21 రోజుల పం డుగ చేసుకుంటున్నామని, ఇవాళ అత్యంత ముఖ్య మైన రోజ న్నారు. ఒకప్పుడు నారాయణఖేడ్, జహీరాబాద్, ఆందోల్ కరవు ప్రాంతాలుగా ఉండేవని, గతంలో ఈ ప్రాంత రైతులు నీళ్ల కోసం

- 2లో

## సిసోడియాను తలచుకొని కేజ్రీవాల్ కన్నీళ్లు



**న్యూఢిల్లీ, జూన్ 7, (వాయిస్ టుడే):** ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కన్నీళ్లు పెట్టుకున్నారు. డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియాను తాను చాలా మిస్ అవుతున్నానంటూ భావోద్వేగా నికి గురయ్యా రు. ఓ పాఠశాల ప్రారంభోత్సవానికి హాజరైన కేజ్రీ వాల్... ఢిల్లీలోని విద్యావ్యవస్థ గురించి మాట్లాడారు. ఈ సంద ర్భంగానే మనీశ్ సిసోడియాను తలుచుకున్నారు. విద్యార్థులం దరికీ మెరుగైన విద్య అందించడానికి సిసోడియా చాలా తపన పడ్డారని, ఆయన తన పక్కన లేకపోవడం బాధగా ఉందని కన్నీటి పర్యంతమయ్యారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో లిక్కర్ స్కామ్ కేసులో సిసోడియా అరెస్ట్ అయ్యారు. అప్పటి నుంచి జైలు శిక్ష అనుభవిస్తున్నారు. బెయిల్ కోసం పిటిషన్‌లు పెట్టుకున్నా... ఊరట

- మిగతా 2వ పేజీలో

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
గురువారం 8 జూన్ 2023

# తిరుమలలో వివాదాస్పదంగా మారిన కృతి సనన్, ఓం రౌత్ ప్రవర్తన

(మొదటి పేజీ తరువాయి)

బయటకు వచ్చిన తర్వాత దర్శకుడు ఓం రౌత్ ప్రవర్తించిన తీరు వివాదస్పదంగా మారింది. దర్శనం పూర్తి చేసుకుని కారులో వెళ్లబోతున్న కృతి సనన్ వెళ్ళడానికి సిద్ధమైన సమయంలో... ఆమె దగ్గరకు ఓం రౌత్ మళ్ళీ వచ్చారు. టాటా చెప్పారు. అక్కడి వరకు ఒకే. అయితే... కృతిని హగ్ చేసుకున్న ఓం రౌత్, ఆమె చెంపపై ముద్దు (పెక్) పెట్టారు. 'గాడ్ బ్లెస్ యూ' (దేవుడు నిన్ను చల్లగా చూడాలి) అంటూ ఓ ఫ్లయింగ్ కిస్ ఇచ్చారు. స్వామి వారి భక్తులకు అది కోపాన్ని తెప్పిస్తోంది. చిత్రసీమలో పెక్, ఫ్లయింగ్ కిస్ ఇస్తూ టాటా బైబై చెప్పడం చాలా కామన్. సినిమా ఇండస్ట్రీ కల్చర్ అది. ఈ సంస్కృతి పాశ్చాత్య దేశాల్లో సర్వ సాధారణం. కానీ, తిరుమల లాంటి పవిత్ర పుణ్య క్షేత్రంలో స్వామి వారి దర్శనం చేసుకున్న తర్వాత ఆలయం బయట ఇలా ముద్దు పెట్టుకోవటాలు, ఆలింగనాలు లాంటివి సరైన పద్ధతి కాదంటూ భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రామాయణం ఆధారంగా 'ఆదిపురుష్' తీసిన ఓం రౌత్ ఉద్దేశపూర్వకంగా ఆ పని చేసి ఉండకపోవచ్చు. ఆయనకు భక్తి శ్రద్ధలు ఎక్కువే. అయితే, తిరుమల క్షేత్రంలో ఆ విధంగా చేయడం భక్తుల ఆగ్రహానికి గురి అవుతోంది.

# చట్ట ప్రకారమే మార్గదర్శిలో సోదాలు

(మొదటి పేజీ తరువాయి)

విచారిస్తామన్నారు అధికారులు. విచారణలో శైలజ తాము అడిగిన ప్రశ్నలకు సమాధానాలు సరిగా చెప్పలేదన్నారు రవికుమార్. ఎండీగా అన్ని రకాల సమాచారాలు పెట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తాము అడిగిన ప్రశ్నల్లో 25 శాతం మాత్రమే చెప్పారని పేర్కొన్నారు. విచారణకు వెళ్లి ప్రతిసారి ఏదో వంక పెట్టి ప్రక్రియను ఆలస్యం చేస్తున్నారని అన్నారు. మరోసారి అవసరమైతే శైలజను విచారిస్తామన్న అధికారులు.. రామోజీరావును కూడా ప్రశ్నిస్తామని వివరించారు. మార్గదర్శి కేసులో సీఐడీ అధికారులు మంగళవారం సంస్థ ఎండీ శైలజా కిరణ్ ను ప్రశ్నించారు. గతంలో శైలజపై సీఐడీ లుక్ అవుట్ నోటీసులు జారీ చేయగా.. తెలంగాణ హైకోర్టు వాటిని రద్దు చేసింది. ఏపీ సీఐడీ అధికారుల బృందం హైదరాబాద్ జూబ్లీ హిల్స్ లోని రామోజీ రావు నివాసంలో విచారణ జరిపారు. కొద్ది రోజుల కిందటే మార్గదర్శి కేసులో రామోజీ గ్రూప్ ఛైర్మన్‌కు చెందిన రామోజీరావు ఆస్తులను అటాచ్ చేసేందుకు సీఐడీ ఏపీ హోంశాఖ అనుమతి ఇచ్చింది. ఇప్పటికిప్పుడు ఖాతాదారులకు డబ్బులు చెల్లించే స్థితిలో మార్గదర్శి లేదని అందుకే ముందు జాగ్రత్త చర్యగా ప్రజాప్రయోజనాలు కాపాడేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రకటనలో పేర్కొంది. రామోజీరావుకు చెందిన రూ. 793.50 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసేందుకు ఏపీ సీఐడీకి అనుమతి లభించింది. నగదు, బ్యాంక్ ఖాతాల్లో ఉన్న నిధులు, మ్యూచువల్ ఫండ్స్‌లో డిపాజిట్లను అటాచ్ నిర్ణయం తీసుకున్నట్టు ఏపీ సీఐడీ ఓ ప్రకటనలో తెలిపింది.వడ్డీల పేరుతో డిపాజిట్లు సేకరించడం, నిధులు మళ్లించడం, ఐటీ చట్ట ఉల్లంఘనలకు మార్గదర్శి పాల్పడిందని అభియోగాలు సీఐడీ మోపింది. ఏపీలో 37 బ్రాంచ్‌ల్లో మార్గదర్శి వ్యాపారాలు చేస్తోంది. 1989 చిట్స్ గ్రూప్స్ ఉన్నాయి. తెలంగాణలో 2,316 గ్రూప్స్ నడుస్తున్నాయి అని సీఐడీ పేర్కొంది. ఇప్పటికే మార్గదర్శిలో అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ ఆ సంస్థలో సీఐడీ తనిఖీలు చేసింది. కేసులు నమోదు చేసింది. మార్గదర్శి కేసులో ఏ1గా రామోజీరావు, ఏ2గా శైలజా కిరణ్‌గా పేర్కొంది. ఫోర్‌మెన్, ఆడిటర్లతో కలిసి కుట్రకు పాల్పడినట్టు సీఐడీ తెలిపింది. చిట్స్‌ద్వారా సేకరించిన సొమ్మును హైదరాబాద్‌లోని కార్పొరేట్ ఆఫీస్ ద్వారా మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టినట్లు వివరించింది.

# సిసోడియాను తలచుకొని కేజ్రీవాల్ కన్నీళ్లు

(మొదటి పేజీ తరువాయి)

లభించడం లేదు. కీలక ఆధారాలు సేకరించేందుకు ప్రయత్నిస్తున్నా..సిసోడియా సహక రించడం లేదని ఈడీ అధికారులు ఆరోపిస్తున్నారు. కేజ్రీవాల్ ఈ ఆరోపణల్ని ఖండిస్తు న్నారు. అవన్నీ తప్పుడు ఆరోపణలే అని కొట్టి పారేస్తున్నారు. ఈ క్రమంలోనే స్కూల్ ఓపెనింగ్‌కి వెళ్లిన ఆయన...సిసోడియాను తలుచుకున్నారు. మోదీ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. "ఇవాళ సిసోడియా ఎందుకో బాగా గుర్తొస్తున్నారు. ఆయనపై తప్పుడు కేసులు పెట్టారు. అందరికీ మెరుగైన విద్య అందించాలన్నది ఆయన కల. కానీ ఆయననే టార్గెట్ చేస్తున్నారు. ఒకవేళ ఆయన విద్యార్థుల గురించి ఆలోచిం చకుండా ఉండి ఉంటే ఇవాళ జైలుకెళ్లాల్సిన దుస్థితి రాకపోయేది. ఢిల్లీలో విద్యా ఉద్యమాన్ని అణిచివేయాలని చూస్తున్నారు. కానీ అది జరగనివ్వం."ఢిల్లీ మద్యం కుంభకోణంలో జైలు శిక్ష అనుభవిస్తున్న ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు మనీష్ సిసోడి యా బెయిల్ పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు తిరస్కరించింది. పిటిషన్‌ను కొట్టివేసిన కోర్టు మనీష్ సిసోడియాపై వచ్చిన ఆరోపణలు చాలా తీవ్రమైనవిగా పేర్కొంది. అయితే మనీష్ సిసోడియా మాత్రం ఢిల్లీ హైకోర్టు నిర్ణయానికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టును ఆశ్ర యించనున్నారు. మద్యం కుంభకోణానికి సంబంధించిన సీబీఐ కేసులో ఢిల్లీ హైకోర్టు ఈ మేరకు తీర్పు వెలువ రించింది. వాస్తవానికి దిగువ కోర్టు నిర్ణయాన్ని ఆప్ నాయ కుడు మనీష్ సిసోడియా సవాలు చేశారు. దానిపై ఢిల్లీ హైకోర్టు అతని పిటిషన్‌ను కొట్టివేసింది. సిసోడియా పిటిషన్‌ను తిరస్కరించిన కోర్టు సాక్ష్యాధారాలపై ఆందోళన వ్యక్తం చేసింది. ఈ విషయంలో మనీష్ సిసోడియా తీరు సరికాదని ధర్మాసనం పేర్కొం ది. వారు సాక్ష్యాలను ప్రభావితం చ్టే అవకాశం ఉన్నందున బెయిల్ ఇవ్వడం లేదని వివరించింది. మనీష్ సిసోడియా మద్యం కుంభకోణం కేసులో నిందితుడుగా ఉన్నారు. గత విచారణలో మనీష్ సిసోడియాకు బెయిల్ మంజూరు చేయాలనే అభ్యర్థనను సీబీఐ వ్యతిరేకించింది.

# కాళేశ్వరం చంద్రశేఖర్ రావుగా మారింది తెలుసా

(మొదటి పేజీ తరువాయి)

వేడుకల్లో భాగంగా ఇవాళ నిజామాబాద్‌లో సాగునీటి దినోత్సవం జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కవిత హాజరయ్యారు. దేశాన్ని 50 ఏళ్ల పాటు, ఉమ్మడి రాష్ట్రాన్ని ఓ దశాబ్దం పాటు పాలించిన కాంగ్రెస్? పార్టీ రాష్ట్రానికి సాగు, తాగు నీటిని అందించలేకపోయిందని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. పదేళ్లలో బీఆర్?ఎస్ ప్రభుత్వం సాధించిన ప్రగతిని ప్రజల ముందుంచాలనే ఉద్దేశంతోనే దశాబ్ది వేడుకలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సీఎం కేసీఆర్? తాను చేసిన అభివృద్ధి ఏంటో చెప్పగలరని, కాంగ్రెస్? హయాంలో జరిగిన అభివృద్ధి ఏంటో ఆ పార్టీ నాయకులు చెప్పాలన్నారు. ఎక్కడ నెగ్గాలో కాదు.. ఎక్కడ తగ్గాలో తెలిసిన గొప్పవ్యక్తి ముఖ్యమంత్రి కేసీఆర్ అని స్పష్ట చేశారు. కేసీఆర్ అంటే కాలువలు, చెక్‌డ్యాంలు, రిజర్వాయర్లు అని చెప్పారు. స్వల్పకాలంలో రాష్ట్ర గతినే మార్చే ప్రాజెక్టును నిర్మించిన ముఖ్యమంత్రిని.. కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అని కాకుండా కాళేశ్వరం చంద్రశేఖర్ రావు అని పిలవాలన్నారు. కష్టపడి తెచ్చుకున్న తెలంగాణలో దశాబ్ది ఉత్సవాలు ఘనంగా జరుపకోవడం సంతోషంగా ఉందని కవిత చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ హయాంలో భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా ఇక్కడి వ్యక్తి పనిచేశారు. కానీ అప్పుడు ఎన్ని నిధులు వచ్చాయి.. ఇప్పుడు ఎన్ని నిధులు వచ్చాయో ప్రజలు ఒక్కసారి ఆలోచించాలని సూచించారు. కాలువలు తవ్వి రూ.వేల కోట్లు దోచుకున్న చరిత్ర కాంగ్రెస్ పార్టీదని విమర్శించారు. సీఎం కేసీఆర్ హయాంలో జిల్లా నీటిపారుదల రంగానికి రూ.5 వేల కోట్లు కేటాయించారని చెప్పారు. పారదర్శక పాలన ఉంది కాబట్టే 21 రోజులపాటు ప్రతీ శాఖలో సాధించిన ప్రగతిని వివరిస్తున్నామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ సాగునీటి పరిస్థితులు చూసి కేసీఆర్ ఎంత బాధ పడేవారో ఒక బిడ్డగా నాకు తెలుసునని వెల్లడించారు.కాళేశ్వరంతో ఎక్కువ లబ్ధిపొందుతున్నది నిజామాబాద్ జిల్లాయేనని తెలిపారు. ఎండాకాలంలో కూడా చెరువులు మత్తడిదుంకుతున్నాయంటే దాని వెనుక కేసీఆర్ శ్రమ ఎంతో ఉందన్నారు. కాళేశ్వరం నిర్మాణం అంటే అది భగీరథ ప్రయత్నం అని తెలిపారు. జిల్లాలో కాళేశ్వరం ద్వారా లక్ష 80 వేల ఎకరాలకు సాగునీరు అందించుకుంటున్నామని చెప్పారు. ఇలాంటి గొప్ప ప్రాజెక్టుకు కేంద్రం జాతీయ హోదా ఇవ్వకపోవటం సిగ్గు చేటని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇప్పటికైనా జాతీయ హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వచ్చాక ఇంజినీర్‌ల సంఖ్యను పెంచుకొని.. ఇరిగేషన్, ఇంజనీరింగ్ విభాగాలను పటిష్ట పర్చుకున్నామని చెప్పారు. అందుకే పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. నిజామాబాద్ జిల్లాలో 15 శాతం భూగర్భ జలాలు పెరిగాయని వెల్లడించారు.

# ములుగు జిల్లాల్లో కేటీఆర్ అభివృద్ధి పనులు

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా కేంద్రానికి చేరుకొని ములుగు గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో రూ.30 లక్షలతో నిర్మించే డిజిటల్ లైబ్రరీ, రూ.15 లక్షలతో నిర్మించే సమాచార పౌర సంబంధాల శాఖ మీటింగ్ హాల్ పనులకు శంకుస్థాపనలు చేస్తారు. జిల్లా కేంద్రంలో రూ. 2 కోట్లతో నిర్మించిన సీసీ రోడ్లను కూడా ప్రారంభించనున్నారు. అక్కడి నుంచి సాధన స్కూల్ సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభ వేదిక వద్దకు చేరుకుంటారు.రాష్ట్రంలో పరిశ్రమలకు అత్యంత పారదర్శకంగా అనుమతులు ఇస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ తెలిపారు. అలాగే టీపాస్, ఐపాస్ లాంటి విధానం అమెరికాలో కూడా లేదని పేర్కొన్నారు. చౌటుప్పల్ మండలం దండుమల్కాపూర్ గ్రీన్ ఇండస్ట్రియల్ పార్కులో ఏర్పాటు చేసిన పారిశ్రామిక ప్రగతి ఉత్సవంలో మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు. ఈక్రమంలోనే తెలంగాణ టాయ్స్ పార్క్‌కు మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. మృదువైన బొమ్మలు, ఎలక్ట్రానిక్, ప్లాస్టిక్, నాన్ టాక్సిక్, సిలికాన్ బొమ్మలతో పాటు పర్యావరణ అనుకూలమైన బొమ్మల తయారీని ప్రోత్సహించడానికి అనేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. టీఎస్ఐఐసీఎల్టీడీ ద్వారా అభివృద్ధి




చేయబడిన తెలంగాణ టాయ్ పార్క్.. స్థానిక ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. వీరందరికి కొత్త ఉపాధి అవకాశాలను కల్పిస్తుందన్నారు. భారతదేశం నుంచి బొమ్మల ఎగుమతిలో తెలంగాణ పవర్ హౌజ్ గా మారింది. ఈ పార్కులో టాయ్ మ్యూజియం, కామన్ ఫెసిలిటీ సెంటర్, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సదుపాయం, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ మరియు చిల్డ్రన్స్ అమ్యూజ్‌మెంట్ పార్క్ సౌకర్యం కూడా ఉన్నాయని మంత్రి కేటీర్ వివరించారు. 16 మంది కాబోయే బొమ్మల తయారీ పారిశ్రామికవేత్తలకు మంత్రి కేటీఆర్ అనుమతులు ఇచ్చారు.

## మరో 3 రోజులు వానలు

(మొదటి పేజీ తరువాయి)

వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. 10వ తేదీన వరంగల్, మహబూబాబాద్, హనుమకొండ, సూర్యాపేట, నల్గొండ, ఆదిలాబాద్, ఖమ్మం, పెద్దపల్లి, నిర్మల్, కరీంన గర్, జయశంకర్ భూపాలపల్లి, మంచిర్యాలలో అక్కడక్కడ తేలిక పాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయి. కొమరం భీమ్ ఆసి ఫాబాద్ జిల్లాలో వడగళ్ల వాన కురుస్తుందని తెలిపారు. నిన్న రాష్ట్రంలో అత్యధికంగా భద్రాచ లం, ఖమ్మంలో 43 డిగ్రీల సెల్సి యస్ నమోదైంది. పటాన్‌చెర్వు లో అత్యల్పంగా 22.6 డిగ్రీలు నమోదైంది. దాదాపు అన్ని ప్రాం తాల్లో గరిష్ట ఉష్ణోగ్రత 40 డిగ్రీల కు పైగా, కనిష్ట ఉష్ణోగ్రత 25 డిగ్రీలకు మించి నమోదైం దని వాతావరణ శాఖ తెలిపింది.

# రెండేళ్లలో సంగమేశ్వర ఎత్తిపోతల పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

ఆకాశం వైపు చూసేవారని గుర్తు చేశారు.వానలు పడక వేసిన విత్తనాలు మొలకెత్తని పరిస్థితి ఉండేదని, సింగూర్ ప్రాజెక్ట్ కట్టి ఇక్కడి భూములు ముంచిన గత ప్రభుత్వం నీళ్లు మాత్రం ఇక్కడి ప్రజలకు ఇవ్వలేదన్నారు. రెండేళ్లలో ఎత్తిపోతల పథకం పూర్తి చేసి నీళ్లిస్తామని, ఆ తర్వాత ఈ ప్రాంతంలోని ప్రతి ఎకరం సస్యశ్యామలం అవుతుందన్నారు. రెండు పంటలు పండుతాయని, తెలంగాణ రావడం, కేసీఆర్ సీఎం కావడం వల్లే ఈ ప్రాజెక్టు వచ్చిందన్నారు. రాష్ట్రంలో ప్రతి ఇంటికి గడపకే తాగునీరు వస్తున్నాయని, ఈ ప్రాజెక్ట్ పూర్తయితే ప్రతి పొలం వద్దకే సాగునీరు వస్తుందన్నారు. గతంలో ఈ ప్రాంతలో విద్యుత్ కోతలే ఉండేవని, బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాలకు 24గంటల కరెంట్ ఇస్తోందన్నారు. సింగూర్ నీళ్లు ఇక్కడి ప్రజల సాగు, తాగు, పరిశ్రమల అవసరాలకే ఉపయోగపడేలా బీఆర్ ఎస్ ప్రభుత్వం చేసిందని, సంగారెడ్డికి వైద్య కళాశాల ఇవ్వడంతో పాటు, జహీరాబాద్, నారాయణఖేడ్ ఆసుపత్రులను అభివృద్ధి చేశామన్నారు. కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్ ఇచ్చే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మహిళలు ఆదరించాలన్నారు. 24గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతుబీమా ఇవ్వడంతో పాటు పండించిన ధాన్యం కొనుగోలు చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని రైతులు ఆదరించాలన్నారు. జహీరాబాద్, ఆందోల్ వెనకబడ్డ ప్రాంతం కాదని, వెనుకబడేయబడిన ప్రాంతమన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని కోనసీమగా మారుస్తామన్నారు. 50 సంవత్సరాల్లో జరగని అభివృద్ధి తొమ్మిదేళ్లలో జరిగిందన్నారు. ఇదిలా ఉండగా.. సంగమేశ్వర ఎత్తిపోతల పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం రూ.2,653 కోట్లతో నిర్మిస్తున్నది. .19లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో పథకానికి శ్రీకారం చుట్టింది. గోవిందాపూర్ నుంచి 660 మీటర్ల ఎత్తుకు గోదావరి జలాలు ఎత్తిపోయనున్నది. సంగమేశ్వర ద్వారా సంగారెడ్డి, ఆందోల్, జహీరాబాద్ నియోజకవర్గాలకు ప్రయోజనం చేకూరనున్నది. ఎత్తిపోతల పథకం కోసం ప్రభుత్వం కాళేశ్వరం నుంచి 12టీఎంసీలను కేటాయించింది.

**తహశీల్దార్ కార్యాలయంలో తనిఖీ:** సంగారెడ్డి జిల్లాలోని సదాశివపేట తహసీల్దార్ కార్యాలయాన్ని మంత్రి హరీశ్ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. తహశీల్దార్ కార్యాలయంలో ధరణి పనితీరును తనిఖీ చేశారు. అక్కడే ఉన్న రైతులను ధరణి పోర్టల్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ధరణి ద్వారా 20 నిమిషాల్లో రిజిస్ట్రేషన్ పూర్తి అయ్యి.. హక్కు పత్రాలు చేతికి వస్తున్నాయని, మ్యూటేషన్ ఇబ్బందులు తప్పాయని రైతులు తెలిపారు.

# లూప్‌లైన్‌లోకి వెళ్లడమే ప్రమాదానికి కారణం

(మొదటి పేజీ తరువాయి)

చెబుతున్నారు. రెస్క్యూ ఆపరేషన్ ను పర్యవేక్షించిన ఓ పోలీసు అధికారులు ఈ మేరకు వివరాలు వెల్లడించారు. ప్రమాదం తర్వాత ఘటనాస్థలంలో రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించిన సిబ్బంది.. బోగీల నుండి మృతదేహాలను బయటకు తీశారు. అయితే ఓ బోగీలో నుంచి దాదాపు 40 మృతదేహాలను బయటకు తీయగా.. వాటిపై ఎలాంటి గాయాలు అయిన ఆనవాళ్లు కనిపించలేదని పోలీసు అధికారి తెలిపారు. ఇదే విషయాన్ని ప్రభుత్వ రైల్వే పోలీసులు కూడా తమ ఎఫ్ఐఆర్ లో పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన సమయంలో లైవ్ ఓవర్ హెడ్ కేబుల్ తెగి బోగీలపై పడిందని, దీంతో విద్యుత్ షాక్ జరిగినట్లు రైల్వే పోలీసులు పేర్కొంటున్నారు. కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ గూడ్స్ రైలును ఢీకొట్టిన తర్వాత ఎక్స్‌ప్రెస్ రైలు బోగీలు పట్టాలు తప్పాయి. అదే సమయంలో పక్క ట్రాక్ పై నుంచి వెళ్తున్న బెంగళూరు - హావ్ డా ఎక్స్‌ప్రెస్ కు.. కోరమాండల్ బోగీలు ఢీకొట్టడంతో ఆ రైలు వెనక ఉన్న పలు బోగీలు పట్టాలు తప్పి పక్కకు పడిపోయాయి. ఈ ప్రమాదంలో ఓవర్ హెడ్ లోటెన్షన్ లైన్ కరెంట్ వైర్లు తెగి బోగీలపై పడ్డాయి. దీంతో కరెంట్ పాసై విద్యుదాఘాతం జరిగిందని రైల్వే పోలీసు అధికారులు చెబుతున్నారు.

**విరాట్, రోహిత్ భారీ విరాళం:** ఒడిశా లోని బాలాసోర్ జిల్లాలో గత శుక్రవారం జరిగిన ఘోర రైలు ప్రమాదం ఎంతటి విషాదాన్ని మిగిల్చిందో తెలిసిందే. రెప్పపాటులో జరిగిన ఈ దుర్ఘటన ఎంతోమంది కుటుంబాలను చీకట్లోకి నెట్టింది. 288 మంది ప్రాణాలను బలితీసుకుంది. సుమారు 1000 మందికిపైనే గాయాలపాలయ్యారు. ఈ ఘటనపై ప్రపంచ దేశాలు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నాయి. ప్రమాద బాధితులకు, మృతుల కుటుంబాలకు కేంద్రం సహా పలు రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక సాయం ప్రకటించిన విషయం తెలిసిందే.మరోవైపు రైలు ప్రమాద బాధితులకు ప్రభుత్వాలే కాకుండా.. సెలబ్రిటీలు, క్రికెటర్లు భారీ ఎత్తున విరాళాలు ఇస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే చెన్నై సూపర్ కింగ్స్ జట్టు కెప్టెన్ ధోనీ ఒడిశా రైలు బాధితులకు రూ.60 కోట్లు విరాళంగా అందించినట్లు పలు వెబ్‌సైట్స్‌లో వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. అయితే అందులో ఎలాంటి నిజం లేదని తేలింది. తాజాగా టీంఇండియా రన్ మెషీన్ విరాట్ కోహ్లీ, జట్టు కెప్టెన్ రోహిత్ శర్మకూడా రైలు ప్రమాద బాధితులకు భారీగా విరాళం ఇచ్చినట్లు వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. ఒడిశా సహాయ నిధికి కోహ్లీ రూ.30 కోట్లు డొనేట్ చేయగా.. రోహిత్ రూ.15 కోట్లు విరాళంగా ఇచ్చాడంటూ నెట్టింట, పలు వెబ్‌సైట్లలో వార్త హల్‌చల్ చేస్తోంది. అయితే ఇందులో కూడా నిజం లేదని తెలుస్తోంది

# వ్యతిరేక కూటమిలో.. కాంగ్రెస్ ఉంటేనే..!

(మొదటి పేజీ తరువాయి)



తెలిసిందే. ఈ వేడుకకు బీహార్ సీఎం నితీశ్ కుమా హాజరయ్యారు. మరోవైపు బెంగాల్ సీఎం మమతా బెనర్జీ సైతం తన పార్టీ ప్రతినిధులను పంపారు. వీరితోపాటు ఫరూక్ అబ్దుల్లా, మెహ బూబా ముఫ్తీ, సీతారం ఏచూరి, డి. రాజ వంటి నేతలు సైతం ఈ వేడుకపై చేయి కలిపి.. విపక్ష కూటమి ఇదే అన్న రీతిలో వ్యవహరించిన విషయం తెలిసిందే.

**సంప్రదాయ ఓటు బ్యాంకు:**

జాతీయ స్థాయిలో బీజేపీ వ్యతిరేక కూటమిలో కాంగ్రెస్ ఉండాలనే ఇతర పార్టీల ఆలోచనకు ప్రధాన కారణం.. కాంగ్రెస్ పార్టీకి అన్ని ప్రాంతాల్లో ఉన్న సంప్రదాయ ఓటు బ్యాంకు అనేది సుస్పష్టం అవుతోంది. వందేళ్ల చరిత్ర ఉన్న ఈ పార్టీకి ఇప్పటికీ.. సంప్రదాయ ఓటర్లు ఉన్నారు. కాంగ్రెస్ లేకుండా.. కూటమి ఏర్పాటైతే ఈ ఓట్లలో చీలిక ఏర్పడి.. తమ ఉద్దేశం నెరవేరదనే అభిప్రాయం విపక్ష పార్టీల్లో కనిపిస్తోంది. అంతేకాకుండా... తమ రాష్ట్రాల్లో కాంగ్రెస్ అనుకూల ఓట్లను తమవైపు మలచుకోవచ్చు అనే ఆలోచన కూడా ప్రాంతీయ పార్టీల నేతల ఆలోచనగా కనిపిస్తోంది.

**రాహుల్, ప్రియాంకల ఛరిష్మా కూడా:**

విపక్ష కూటమిలో కాంగ్రెస్ ఉండాలనే అభిప్రాయానికి మరో ప్రధాన కారణం.. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలకు ఉన్న చరిష్మాగా పేర్కొనొచ్చు. రాహుల్ గాంధీ తొలినాళ్లలో తడబడినా ఇప్పుడు.. ప్రజల నాడి తెలుసుకోవడంలో.. వారిని ఆకట్టుకోవడంలో సక్సెస్ అవుతున్నారు. భారత్ జోడో యాత్రలో స్పష్టంగా కనిపించింది. మరో వైపు.. ప్రియాంక గాంధీ సభల పట్ల కూడా ఓటర్లు ఆకర్షితులైన విషయం తెలిసిందే. దీంతో ఈ ఇద్దరు నేతలకు జాతీయ స్థాయిలో ఆకర్షణ ఉందని ఓటర్లను ప్రభావితం చేసే సత్తా ఉందని విపక్ష కూటమిలో ఉన్న ప్రాంతీయ పార్టీలు భావిస్తున్నాయి. అంతేకాకుండా ప్రాంతీయ పార్టీల్లో నేతల గురించి పక్క రాష్ట్రం వారికి కూడా తెలియని పరిస్థితులు కొందరి విషయంలో ఉన్నాయి. వీటన్నిటినీ దృష్టిలో పెట్టుకుని విపక్ష కూటమిలో కాంగ్రెస్‌కు స్థానం ఇవ్వాల్సిందే అనే వాదన బలంగా వినిపిస్తోంది.

**పాలక పార్టీ నుంచి ఇబ్బందులు:**

బీజేపీ వ్యతిరేక కూటమిలో కాంగ్రెస్ బలంగా ఉందనే అంచనాల నేపథ్యంలో.. పాలక పార్టీ బీజేపీ.. అధికారిక మార్గంలో కాంగ్రెస్‌ను ఇబ్బందులకు గురి చేసే పని మొదలు పెట్టింది. రాహుల్ గాంధీ పాస్‌పోర్ట్‌ను సీజ్ చేయడం, ఆయనపై పరువు నష్టం కేసులు, లోక్‌సభ సభ్యత్వం రద్దు, తాజాగా నేషనల్ హెరాల్డ్ కేసులో మళ్లీ ఈడీ పిలుపులు మొదలవడం ఇందుకు నిదర్శనంగా చెప్పొచ్చు. అయితే.. ఇప్పటికే వ్యవస్థలను తమకు అనుకూలంగా వాడుకుంటున్నారనే విమర్శలకు గురవుతున్న బీజేపీకి ఇలాంటి చర్యలు ప్రతికూలం అవుతాయని విశ్లేషకుల అభిప్రాయం.

**పట్టు విడుపు ధోరణి అవసరం:**

ఇదే సమయంలో కాంగ్రెస్ కూడా పట్టు విడుపు ధోరణితో ముందుకు వెళ్లాలని.. విపక్ష కూటమిలో తనకే అగ్ర భాగం ఇవ్వాలనే పిడివాదన వీడి.. వ్యతిరేక కూటమి ఐక్యంగా ఉండేలా వ్యవహరిస్తే.. కూటమి లక్ష్యం నెరవేరుతుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ముందుగా పార్టీలో సీనియర్లు, జూనియర్ల మధ్య సమన్వయం కుదిరేలా కాంగ్రెస్ అధిష్టానం చర్యలు తీసుకుంటే.. పార్టీ అభాసుపాలు కాకుండా.. అన్ని పార్టీలకు చుక్కానిగా మారడం ఖాయమని అంటున్నారు.

# రైతులకు కేంద్రం శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

సాగు దారులకు వారి ఉత్పత్తులకు లాభదాయక మైన ధరలను నిర్ధారించడం, పంటల వైవి ధ్యతను ప్రోత్సహించడం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ వెల్లడించారు. వరి (సాధారణ) ఎంఎస్‌పి క్వింటాల్‌కు రూ. 143 పెంచి, రూ.2,183గా నిర్ణయించి-నట్లు తెలిపారు. గత సీజన్‌లో క్వింటాల్‌కు రూ.2,040 ఉంది. అంటే 7 శాతం పెం-చారు. వరి ఎంఎస్‌పి (ఎ గ్రేడ్) క్వింటాల్-కు రూ. 2,203గా నిర్ణయించబడింది, ఇది గతేడాది క్వింటాల్‌కు రూ. 2,060 ఉండేది. పెసరకు గతేడాది ఎంఎస్పీ క్వింటాల్ కి రూ. 7,755 ఉంటే ఈ ఏడాది రూ. 803 పెంచి, రూ. 8,558గా మద్దతు ధరను నిర్ణయించారు

# ముందస్తు లేదు క్లారిటీ ఇచ్చిన జగన్

(మొదటి పేజీ తరువాయి)

సూచించినట్లుగా తెలుస్తోంది. వైసీపీ నేతలే ఎక్కువగా స్పందించడంతో వారే మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారన్న అభిప్రాయం వినిపించడంతో ఇక స్పందిం చవద్దని చెప్పినట్లుగా తెలుస్తోంది. మరో వైపు బీజేపీ, జనసేన , టీడీపీ కలిసి కూట మిగా ఏర్పడబోతున్నాయన్న ప్రచారంపైనా జగన్ స్పందించినట్లుగా తెలుస్తోంది. వారంతా కలిసి వచ్చినా వార్ వన్ సైడేనని ధీమా వ్యక్తం చేసినట్లుగా చెబుతున్నారు.

# తెలంగాణ అకడమిక్ క్యాలెండర్ విడుదల

(మొదటి పేజీ తరువాయి)

ఎడ్యుకేషన్ ఆదేశాలు జారీచేశారు.

**తాజా అకడమిక్ క్యాలెండర్ ప్రకారం...**

- ఈ ఏడాది జూన్ 12న పాఠశాలలు ప్రారంభం కానున్నాయి. 2024 ఏప్రిల్ 23తో విద్యాసంవత్సరం ముగియనుంది.
- ఈ విద్యాసంవత్సరంలో మొత్తం 229 రోజులపాటు పాఠశాలలు పనిచేయనున్నాయి.
- 2024 ఏప్రిల్ 24 -2024 జూన్ 11 వరకు వేసవి సెలవులు ఇవ్వనున్నారు.
- 2024 జనవరి 10న పదో తరగతి సిలబస్ పూర్తిచేసి, SSC బోర్డ్ ఎగ్జామినేషన్ లోపల రివిజన్ క్లాసులు, ప్రీ ఫైనల్ పరీక్షలు పూర్తిచేయనున్నారు.
- 1వ తరగతి నుంచి 9వ తరగతి వరకు సిలబస్‌ను 2024 ఫిబ్రవరి 29న పూర్తి చేసి, 2024 మార్చిలో జరగబోయే ఎస్ఏ -2 పరీక్ష కోసం రివిజన్, రెమెడి యల్ టీచింగ్, ప్రిపరేషన్ నిర్వహించనున్నారు.
- ఈ ఏడాది అసెంబ్లీ అనంతరం అన్ని తరగతుల్లో 5 నిమిషాలపాటు యోగా సెషన్ కోసం కేటాయించనున్నారు. 2023 జూన్ 6 నుంచి 2023 జూన్ 9 వరకు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.
- 2024 ఏప్రిల్ 24 నుంచి 2024 జూన్ 11 వరకు అంటే 49 రోజులు వేసవి సెలవులు ఉంటాయి. దసరా సెలవులు అక్టోబర్ 13 నుంచి 25వ తేదీ వరకు 13 రోజుల పాటు ఉంటాయని ప్రభుత్వం తెలిపింది. ఇంకా సంక్రాంతి సెలవులు 2024 జనవరి 12 నుంచి 17వ తేదీ వరకు మొత్తం 6 రోజులు ఉంటాయని వెల్లడించింది.

**రీక్షల షెడ్యూలు ఇలా..**

- ఫార్మేటివ్ అసెస్‌మెంట్ (FA)-1 పరీక్షలను ఈ ఏడాది జులై 31 నాటికి నిర్వహించనున్నారు.
- ఫార్మేటివ్ అసెస్‌మెంట్ (FA)-2 పరీక్షలను ఈ ఏడాది సెప్టెంబర్ 30 నాటికి నిర్వహించనున్నారు.
- సమ్మేటివ్ అసెస్‌మెంట్ (SA)-1 పరీక్షలను ఈ ఏడాది అక్టోబర్ 5 నుంచి అక్టోబర్ 11 వరకు, ఫార్మేటివ్ అసెస్‌మెంట్ (FA)-3 పరీక్షలను ఏడాది డిసెంబర్ 12 లోపు, ఫార్మేటివ్ అసెస్‌మెంట్ (FA)-4 పరీక్షలను 2024 జనవరి 29 లోపు పూర్తిచేయనున్నారు.
- సమ్మేటివ్ అసెస్‌మెంట్ (SA)-2 పరీక్షలను 2024 ఏప్రిల్ 8 నుంచి 2024 ఏప్రిల్ 18 వరకు (1 నుంచి 9 తరగతులకు), ప్రీ ఫైనల్ (10వ తరగతి) పరీక్షలను 2024 ఫిబ్రవరి 29లోపు నిర్వహించనున్నారు.
- ఇక పదోతరగతి వార్షిక పరీక్షలను 2024 మార్చి నెలలో నిర్వహించను న్నట్లు పరీక్షల షెడ్యూల్‌లో పేర్కొన్నారు.

రాష్ట్రాల్లో 2023 విద్యా సంవత్సరం ఇంటర్ చదువుతున్న 120 మంది పేద విద్యార్థులకు 'విద్యాధన్' స్కాలర్‌షిప్‌లు విద్యాధన్ పేరిట సరోజిని దామోదరన్

# సీఎం కేసీఆర్ నాయకత్వంలో చెరువులకు జలకళ

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరులో ఘనంగా సాగునీటి దినోత్సవం**

**పటాన్‌చెరు, జూన్ 7, (వాయిస్ టుడే న్యూస్):** అపర భగీరథుడు ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో సాగునీటి రంగంలో చేపడుతున్న సంస్కరణ మూలంగా మండు వేసవి లోనూ చెరువులు అలుగులను దూకుతున్నాయని, ప్రతి రైతు పుష్కలంగా పంటలు పండించుకుంటున్నారని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 6వ రోజైన బుధవారం పటాన్చెరు పట్టణంలోని సాకి చెరువు కట్ట పైన నిర్వహించిన సాగునీటి దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కోలాటాలు, బతుక మ్మలతో ఎమ్మెల్యే జిఎంఆర్ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం సాగునీటి రంగంలో చేపట్టిన అభివృద్ధి




నివేదికను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. రెడ్డి కాకతీ యుల కాలంలో చెరువులను పునరుద్ధరించి పూడికలను తీస్తే తిరిగి ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతర. ముఖ్యమంత్రి కేసీఆర్ మిషన్ కాకతీయ పథకం ద్వారా చెరువులకు పునరుద్ జీవం తీసుకుని వచ్చారని తెలిపారు. దీని మూలం గా చెరువులు నిండుకుండలా మారి ఆయకట్టు విస్తీర్ణం పెరిగి అంచనాలకు మించి పంటలు పండిస్తున్నారని తెలిపారు. ఒకవైపు సాగునీరు.. మరోవైపు 24 గంటల విద్యుత్తు.. మద్దతు ధర అందించడం మూలంగా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందారని ఆనందం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాలలోని చెరువులతోపాటు జిహెచ్ఎంసి, మున్సిపాలిటీల పరిధిలోని చెరువుల కట్టల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. పటాన్చెరు పట్టణంలోని సాకి చెరువు అభివృద్ధికి ఇంకార్ సంస్థ సహకారంతో ఐదు కోట్లు నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జడ్పిటిసిలు సుప్రజా వెంకట్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, కార్పొరేటర్లు సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్ప నగేష్, చెరువుల విభాగం సూపరిండెంట్ ఇంజనీర్ ఆనంద్, ఇరిగేషన్ డిఈ రామస్వామి, నళిని, ఆయా మండలాల ఎంపీడీవోలు, వివిధ శాఖల అధికారులు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అధైర్యం చెందకండి.. అండగా ఉంటాం



**అగ్ని ప్రమాద బాధితురాలికి అండగా నిలిచిన గూడెం మధుసూదన్ రెడ్డి**

**తక్షణ సహాయంగా లక్ష రూపాయల ఆర్థిక సహాయం**

**బ్యాంకు రుణం మంజూరుకు సహకారం**

**అమీన్పూర్, జూన్ 7, (వాయిస్ టుడే న్యూస్):** అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన చిరు మహిళా వ్యాపారికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి అండగా నిలిచి, చేయూతను అందించారు. అమీన్పూర్ మండలం పటేల్ గూడ గ్రామ పరిధిలోని సిద్దార్థ కాలనీకి చెందిన నాగేశ్వర రావు తన భార్యతో కలిసి ఇంట్లోనే చీరలు, ఫాన్సీ స్టోర్ వ్యాపారం నిర్వహిస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. మంగళవారం ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో సామాగ్రి మొత్తం అగ్నికి ఆహుతి అయింది. స్థానిక బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న గూడెం మధుసూదన్ రెడ్డి మంగళవారం సాయంత్రం ప్రమాద బాధితులను పరామర్శించారు. అధైర్య చెందవద్దని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా ప్రభుత్వ పరంగా పూర్తిస్థాయిలో ఆదుకుంటామని హామీ ఇచ్చారు. తక్షణసాయంగా లక్ష రూపాయలు అందించారు. ప్రభుత్వపరంగా మరో 20 లక్షల రూపాయల రుణాన్ని అందించేందుకు సహకరిస్తామని తెలిపారు. అగ్ని ప్రమాదంలో తీవ్ర నష్టానికి గురైన తమను ఆదుకునేందుకు ముందుకు వచ్చిన మధుసూదన్‌రెడ్డికి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

## చర్లపల్లిలో శివాలయ నిర్మాణానికి భూమి పూజ

**హాజరైన పరమేశ్వర్ రెడ్డి**



**ఉప్పల్, జూన్ 7, (వాయిస్ టుడే న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గంలోని చర్లపల్లిలో శివాలయ నిర్మాణానికి భూమి పూజ జరిగింది. చర్లపల్లిలోని IG కాలనీలో బుధవారం జరిగిన శివాలయ భూమి పూజకు ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు మందుముల పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో కలిసి పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో చర్లపల్లి అధ్యక్షుడు గడ్డం యాదగిరి , నాచారం డివిజన్ అధ్యక్షులు ప్రకాష్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గోపాల్ యాదవ్, వెంకటేష్, ఎల్ సత్యనారాయణ, ఈరాలాల్ నాయక్ , ఐజి కాలనీ ప్రెసిడెంట్ ముత్యాలు, జయరాం, భాస్కర్, వెంకట్ గౌడ్, సాగర్ గౌడ్, రోశయ్య గౌడ్, సాయి గౌడ్, అన్న ప్రసాద్, జై చందర్గౌడ్, భాస్కర్ గౌడ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఎన్ఎంఆర్ యువసేన విస్తృతంగా సేవా కార్యక్రమాలు

**అమీన్పూర్, జూన్ 7, (వాయిస్ టుడే న్యూస్):** ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న సేవా కార్యక్రమాలు చూసి ఎన్ఎంఆర్ యువసేన ద్వారా విస్తృతంగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ తెలిపారు. అమీన్పూర్ మండలం బొమ్మన కుంట గ్రామంలో ఎన్ఎంఆర్ యువసేన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. బొమ్మను కుంట గ్రామపంచాయతీ నాలుగో వార్డు సభ్యులు రాజు వారి మిత్ర బృందం ఎన్ఎంఆర్ యువసేనలో చేరడంతో నీలం మధు ముదిరాజ్ శలువ వేసి ఎన్ఎంఆర్ యువసేనలోకి ఆహ్వానించారు. ప్రజాసేవ కోసం ఏర్పాటైన ఎన్ఎంఆర్ యువసేన నియోజకవర్గ వ్యాప్తంగా కొన్ని వేల మందికి సేవా కార్యక్రమాలు నిర్వహించడం గర్వ కారణంగా ఉందని ఆయన తెలిపారు. నేను ఏ స్థాయిలో ఉన్న ప్రజలకు సేవ చేసేందుకు ఇప్పుడు మీ మనిషిగానే ఉంటానని ఆయన తెలిపారు. ప్రతి గ్రామాన నాపట్ల చూపిస్తున్న అభిమానానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని ఆయన తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం




అందిస్తున్న సంక్షేమ పథకాలకు తోడుగా తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని ఆయన తెలిపారు ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రులు కేటీఆర్,హరీష్ రావు నేతృత్వంలో ఎల్లప్పుడూ మీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని ఆయన తెలిపారు. మీరు నా వెంటే ఉంటే మరింత ఉత్సాహంగా పనిచేస్తానని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో హైమద్, అజయ్, మల్లేష్, మురళీ, ఆనంద్, గిరి, తిమప్ప, అది రెడ్డి, నారాయణ, రాము, శంకరయ్య, దేవి ప్రసాద్, వెంకటయ్య, గంగయ్య, స్వామి, నరసింహ, మన్నే రాములు, యాదగిరి, బాల్ రాజ్, యాదగిరి, యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అంజయ్య కు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి లక్ష రూపాయల ఎల్ఓసి - మేయర్ జక్కా వెంకట్ రెడ్డి



**పిర్జాదిగూడ, జూన్ 7 (వాయిస్ టుడే):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 9వ వార్డులోని అంజయ్య ఆరోగ్యం గత కొంతకాలంగా బాగా లేకపోవడంతో సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి లక్ష రూపాయలు ఎల్ఓసి మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మచ్చం రాజు మరియు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, ఆధ్వర్యంలో కుటుంబ సభ్యుల నడుమ అంజయ్యకు ఇవ్వడం జరిగిందని తెలిపారు.

## లాలయ్య నాయక్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపిన రాగిడి



**ఉప్పల్, జూన్ 7, (వాయిస్ టుడే న్యూస్):** హబ్సిగూడ మాజీ కౌన్సిలర్ బాణోతు లాలయ్య నాయక్ కాలం చేశారు. సమాచారం తెలుసుకున్న ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి హబ్సిగూడ గిరిజన బస్తి వెళ్లి. లాలయ్య పార్థివదేహానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు మేకల శివారెడ్డి గారు, రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ మహ్మద్ రఫీక్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ గణేష్ నాయక్, సంజయ్ జైన్, హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాలేరు జే నవీన్, టీపీసీసీ మైనార్టీ డిపార్ట్మెంట్ జనరల్ సెక్రెటరీ షేక్ మదర్ వలి, హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ కిషన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎంసిఏ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

**నారాయణగూడ, జూన్ 7, (వాయిస్ టుడే న్యూస్):** వైఎంసిఏ 179వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా వైఎంసిఏ గ్రేటర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి నారాయణగూడలోని వైఎంసిఏ గ్రౌండ్స్‌లో వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైఎంసిఏ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు డాక్టర్ జోనతన్ ధర్మరాజు అధ్యక్షతన ఈ వేడుకలు జరిగాయి. వైఎంసిఏ గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి ప్రీస్ట్ లీ గ్రైస్ స్వాగతోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. అనంతరం వారు మాట్లాడుతూ 1844లో సర్ జార్జ్ విలియమ్స్ వైఎంసిఏను ప్రారంభించారని, అప్పటి నుంచి నేటి వరకు శాఖోప శాఖలుగా విస్తరించి ప్రపంచవ్యాప్తంగా కులమతాలు, ప్రాంతాలకతీతంగా అన్ని రంగాల్లో సేవా కార్యక్రమాలు చేపడుతూ ఆదర్శంగా నిలుస్తోందని వారు అన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలందిస్తూ వైఎంసిఏకు తమ వంతు




సహకారాలు అందిస్తున్న ప్రముఖులు వైఎంసిఏ సికింద్రాబాద్ బ్రాంచ్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే మేరీ రవీంద్రనాథ్, ప్రభుత్వ విప్ పర్సనల్ సెక్రెటరీ బి. వెంకట కిషన్, మోసెస్ కొండేటి (డెక్కన్ క్రానికల్), జేపి గ్లాడిసన్ (టైమ్స్ అఫ్ ఇండియా), ఎల్. ప్రవీణ్ కుమార్ (సాక్షి), సామ్యూల్ కిరణ్ కుమార్ తదితరులను అభినందించి సత్కరించారు. కార్యక్రమంలో పాస్టర్ మిచెల్ కోలా, బీజే వినయస్వరూప్, ప్రీస్ట్ లీ గ్రైస్, ప్రొఫెసర్ రాజేశ్వర్ సాలమన్, మల్లం రమేష్, పి. భవాని తదితరులు పాల్గొన్నారు.

## 9న రాజా బహదూర్ వెంకట రామారెడ్డి మహిళా కళాశాల స్నాతకోత్సవ వేడుకలు




**నారాయణగూడ, జూన్ 7, (వాయిస్ టుడే న్యూస్):** రాజ బహుదూర్ వెంకట రామారెడ్డి మహిళా కళాశాల 12వ స్నాతకోత్సవ వేడుకలను ఈ నెల 9వ తేదీన శుక్రవారం నారాయణగూడ లోని కళాశాల ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ కమ్ కరస్పాండెంట్ ప్రొఫెసర్ జి. సుదర్శన్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ జె. అచ్యుతాదేవి తెలిపారు. బుధవారం నారాయణగూడ లోని కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్నాతకోత్సవ వేడుకల ఆహ్వాన పత్రికను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2018 - 19, 2019- 20 విద్యా సంవత్సరానికి సంబంధించిన విద్యార్థుల స్నాతకోత్సవం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా 938 మంది విద్యార్థులకు డిగ్రీ పట్టాలను అందించనున్నట్లు తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉత్తమ విద్యార్థులకు బంగారు పథకాలను అందజేసి ప్రోత్సహించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ స్నాతకోత్సవ వేడుకలకు ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్స్లర్ ప్రొఫెసర్ డి. రవీందర్ ముఖ్యఅతిథిగా, ఓయూ ఎగ్జామినేషన్ కంట్రోలర్ ప్రొఫెసర్ ఎం. రాములు, పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఎగ్జామినేషన్ కంట్రోలర్ కే. స్వప్న, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కవిత, డాక్టర్ సుచిత్ర, డాక్టర్ బిందు, డాక్టర్ జీలం చటర్జీ, పావని తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్ షూటింగ్ ఛాంపియన్ మేఘనకు శుభాకాంక్షలు: ఎంపీ రవిచంద్ర

**హైదరాబాద్, జూన్ 7, (వాయిస్ టుడే న్యూస్):** ఆమె మరిన్ని విజయాలు సాధించి ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించిన ఎంపీ రవిచంద్ర వరల్డ్ షూటింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో బంగారు పతకం సాధించిన సాధుల మేఘనకు, ఆమె తల్లీదండ్రులు శ్రీలత,సారంగపాణి (ACP) రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. జర్మనీలో జరిగిన ఈ పోటీలలో ఆమె విశేష ప్రతిభ కనబర్చి బంగారు పతకాన్ని గెల్చుకుని భారతదేశ పేరు ప్రఖ్యాతలను మరోసారి ప్రపంచానికి చాటి చెప్పడం హర్షనీయమన్నారు. మేఘన తెలంగాణ ముద్దుబిడ్డ కావడం మనందరికి గర్వకారణం అన్నారు. భవిష్యత్తులో మేఘన మరిన్ని విజయాలు సొంతం చేసుకోవాలని, జీవితంలో ఉన్నతంగా ఎదగాలని ఎంపీ రవిచంద్ర ఆకాంక్షిస్తూ తన ఆశీస్సులు అందజేశారు.




## మోడీ నిరంకుశ విధానాలకు, నిరంకుశ పాలనపై అలుపెరుగని పోరాటం



**బాగ్ లింగంపల్లి, జూన్ 7, (వాయిస్ టుడే న్యూస్):** దేశ వ్యాప్తంగా మోడీ నిరంకుశ విధానాలకు నిరంకుశ పాలన పై ఆమ్ ఆద్మీ పార్టీ అలుపెరుగని పోరాటం చేస్తూ ఢిల్లీ పంజాబ్ తరహాలో ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వాన్ని తెలంగాణలో కూడా గ్రామ గ్రామాన ఆమ్ ఆద్మీ పార్టీని విస్తరింప చేయాలని ఒక నిర్దిష్ట లక్ష్యాన్ని ఏర్పరచుకున్నట్లు తెలంగాణ ఆమ్ ఆద్మీ పార్టీ కోర్ కమిటీ ఇన్చార్జ్ కన్వీనర్ దిడ్డి సుధాకర్ తెలిపారు. ఢిల్లీ పంజాబ్ తరహాలో ప్రజల కోసం పనిచేస్తూ ప్రజలు కట్టే పన్నును ప్రజా శ్రేయస్సుకి ఉపయోగపడేలా విద్యా, వైద్యాన్ని ఉచితంగా అందిస్తున్న విధానాలను తెలంగాణలో కూడా విద్యా వైద్యాన్ని ఉచితంగా అమలు చేస్తామని దీన్ని ప్రజల్లోకి, గ్రామ గ్రామాన తీసుకు వెళ్లాలని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జ్ సోమ్ నాథ్ భారతి గారు సూచించినట్లు దిడ్డి సుధాకర్ తెలిపారు. దానిలో భాగంగా ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ వ్యవహారాల ఇన్చార్జ్ సోమనాథ్ భారతి గారు 11 మంది సభ్యులతో నూతనంగా రాష్ట్ర కోర్ కమిటీని నియమించడం జరిగింది. ఈ కమిటీలో దిడ్డి సుధాకర్ గారిని ఇంచార్జ్ కన్వీనర్ గా, మరియు డాక్టర్ జి హరి చరణ్ గారిని కోర్ కమిటీ మెంబర్ మరియు ప్రొఫెషనల్ వింగ్ కన్వీనర్ గా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు కార్యకర్తలు ఢిల్లీ నుండి వచ్చిన కన్వీనర్ దిడ్డి సుధాకర్ కు ఘనంగా స్వాగతం పలికారు.. అనంతరం దిడ్డి సుధాకర్ ఇంటి వద్ద స్వీట్లు పంచుతూ పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు..ఈ కార్యక్రమంలో కోర్ కమిటీ సభ్యులు మొహమ్మద్ మాజీద్, పుట్ట పాండురంగయ్య, జావీద్ రాకేష్ ఠాకూర్, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు...

# నరేంద్ర మోడీ నాయకత్వాన్ని ప్రపంచం హర్షిస్తోంది

**ఉప్పల్, జూన్ 7 (వాయిస్ టుడే):** మహా సంపర్క్ అభియాన్‌లో భాగంగా దేశంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన కలిగేలా చూడాల్సిన బాధ్యత బిజెపి నాయకులు, కార్యకర్తలపై ఎంతో బాధ్యత ఉందని బిజేపి ఓబిసి జాతీయ అధ్యక్షుడు. కె. లక్ష్మణ్ అన్నారు. తొమ్మిది సంవత్సరాల పరిపాలనలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు విసృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళి, తెలంగాణలో బిజేపిని మరింత బలోపేతం చేయాలని ఆయన కోరారు. కొమ్మిడి కృష్ణారెడ్డి గార్డెన్స్ ఉప్పల్ నియోజకవర్గ స్థాయిలోని బిజేపి సంయుక్త మోర్చాల సమ్మేళనం ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన లక్ష్మణ్ బిజేపి మోర్చా నాయకులను ద్దేశించి ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం 9 సంవత్స రాల పరిపాలన పూర్తవుతున్న నేపథ్యంలో జన సంపర్క్ అభియాన్ దేశ వ్యాప్తంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అందులో భాగంగా ప్రధాని మోడీ ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతి కోసం అమలు చేసిన కార్యక్రమాలు ప్రజలకు వివరించాలన్నారు. ముఖ్యంగా పేద ప్రజల ఆరోగ్యం విషయంలో ఉచితంగా ఐదు లక్షల వరకు వైద్యం అందిస్తున్న



హెల్త్ స్కీమ్ పట్ల ప్రజల్లో అవగాహన తీసుకురావాల్సిన అవసరం వుందన్నారు. దేశంలో పేద వర్గాలు చేసుకునే ఉపాధి మార్గాలకు చేయూతనందించేందుకు ఇచ్చిన ముద్రా రుణాల గురించి వివరించాలన్నారు. కేంద్రం ఇచ్చే నిధులను పక్కదారి మళ్లించి, పేదలకు ఇండ్లు రాకుండా రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందన్నారు. స్వచ్ఛ భారత్ లో భాగంగా దేశంలో ప్రతి ఇంటిలో మరుగుదొడ్లు నిర్మాణం చేసిన ఘనత బిజెపి దే అన్నారు. కరోనా సమయంలో దేశంలోని ఎనభై కోట్ల ప్రజలకు ఉచితంగా రేషన్ అందించడం జరిగిందన్నారు. విపత్కర పరిస్థితులలో కరోనా వ్యాక్సిన్‌ను ప్రజలకు అందించి వారికి అండగా నిలిచిన కేంద్ర బిజెపి ప్రభుత్వంపై ప్రజల్లో మరింత చైతన్యం తీసుకురావాలన్నారు. అనంతరం బిజేపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్. ప్రభాకర్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంపై ప్రపంచమే అబ్బురపడుతోందన్నారు. ప్రపంచ దేశాలన్నింటలో సమర్థవంతమైన నాయకత్వం కలిగిన నాయకుడుగా మోడీ చూస్తున్నారన్నారు. దేశంలో రవాణా రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చి, జాతీయ రహదారులను విసృతంగా అభివృద్ధి చేశారని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లో ఎండగట్టాలని ప్రభాకర్ పిలుపునిచ్చారు. తెలంగాణ కుటుంబ పాలన, అవినీతి ప్రభుత్వాన్ని పారద్రోలాలని అన్నా రు. తెలంగాణలో వచ్చేది బిజేపి ప్రభుత్వమే అని ప్రభాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చేతన హరీష్, బండారు శ్రీవాణీ, రవి నాయక్ , గీతా రాణి, శిల్పా రెడ్డి,మహంకాళి లక్ష్మణ్, రావుల బాలకృష్ణ, అంబటి వెంకటాచలం, పోతగాని గోపాల గౌడ్, అనిత రెడ్డి, చల్ల ప్రభాకర్, రేవల్లి రాజు,తెలంగాణ సంపత్, ఏసురి యాదగిరి, తాళ్ల లింగం, ఫణిందర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కులవృత్తులు చేతివృత్తుల వారికి ప్రభుత్వ ఆర్థిక సాయం

## లక్ష రూపాయల ఆర్థిక సాయం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి: మంత్రి గంగుల కమలాకర్




**మెదక్, జూన్ 7, (వాయిస్ టుడే):** బీసీ కులవృత్తులు, చేతి వృత్తుల వారికి ప్రభుత్వం అందించే లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని జూన్ 9న సంక్షేమ సంబురాల సందర్భంగా లాంచనంగా ప్రారంభించాలని రాష్ట్ర బీసి సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. బుధవారం సంగారెడ్డి నుండి ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు , హైదరాబాద్ నుండి బి.సి. సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి బి.సి. కుల, చేతి వృత్తుల వారికి ఆర్థిక సహాయం అందించేందుకు చేపట్టవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ, ప్రభుత్వం బీసి కులవృత్తులు, చేతివృత్తుల వారికి ఆర్థిక సహాయం కింద లక్ష రూపా యలు ఆర్థిక సహాయం అందించటానికి జూన్ 9న సీఎం కేసీఆర్ లాంచనంగా ప్రారంభిస్తారని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో లబ్దిదారులకు ఈ పథకం కింద సహాయం అందించాలని అన్నారు. బీసీ కుల, చేతి వృత్తుల వారు ఆన్ లైన్లో సాయంత్రం వరకు వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి లబ్దిదారుల ఎంపిక చేయాలని అన్నారు. జూన్ 20 వరకు ఆన్ లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి లబ్దిదారుల జాబితా ఇంచార్జ్ మంత్రి ఆమోదం పోందిన తరువాత వెబ్ సైట్ లో, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రదర్శించాలని, ఆ జాబితా వరుస క్రమం ప్రకారం ప్రతి నెలా 15 తారీఖు లోపు పారదర్శకంగా ఆర్థిక సహాయం అందుతుందని, స్థానిక ఎమ్మెల్యేల చేతుల మీదుగా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. జూన్ 9న రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని సైతం ప్రారంభించాలని, ప్రతి నియోజకవర్గ కేంద్రంలో యూనిట్లను గ్రౌండింగ్ చేయాలని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ బీసీ కుల వృత్తుల వారికి కుటుంబంలో ఒకరికి చోప్పున ప్రభుత్వం ఆర్థిక సహాయం లక్ష రూపాయలు అందిస్తుందని, దీనిని సంపూర్ణంగా వినియోగించుకోవాలని కోరారు. ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయం యూనిట్ గ్రౌండ్ చేసి సదరు ఫోటోలు ఆన్ లైన్ లో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. జూన్ 14న నిర్వహించే వైద్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ప్రతి నియోజకవర్గానికి అదనంగా లక్ష రూపాయల నిధులు వైద్య శాఖ నుంచి విడుదల చేస్తున్నామని, పండుగ వాతావరణంలో వైభవోపేతంగా వైద్య శాఖ దినోత్సవం నిర్వహించాలని పేర్కొన్నారు. వైద్యశాఖలో మంచి పనితీరు కనబరిచిన అధికారులకు, ఏఎన్ఎంలకు, ఆశా కార్యకర్తలకు అవార్డులు అందించాలని అన్నారు. వైద్య శాఖలో పనిచేసే మహిళ ఉద్యోగులకు చీరలు పంపిణీ చేయాలని, ఏఎన్ఎం లకు బీపి యంత్రాలు అందించాలని అన్నారు. 24 జిల్లాలలో కెసిఆర్ న్యూట్రిషన్ పథకాలు ప్రారంభించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి మాట్లాడుతూ బి.సి. చేతి, కుల వృత్తులు చేసుకునే వారికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించుటకు గాను ఆన్లైన్ లో జూన్ 20 వరకు దరఖాస్తులు స్వీకరించాలని, పారదర్శకంగా లబ్దిదారులకు ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జూన్ 9న సంక్షేమ సంబురాల సందర్భంగా రెండవ విడత గొర్రెల పంపిణీ, అవకాశం ఉన్న చోట ఇంటి పట్టాల పంపిణీ, బీసి కులవృత్తులు ఆర్థిక సహాయం, అవకాశం ఉన్న చోట కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేపట్టాలని సూచించారు. అనంతరం జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ బీసీ కుల, చేతి వృత్తుల వారు ఆన్ లైన్ లో సాయంత్రం వరకు చేసుకున్న దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి లబ్దిదారుల ఎంపిక చేయాలని అన్నారు. జూన్ 9న సీఎం కేసీఆర్ లాంచనంగా ప్రారంభిస్తారని, జూన్ 20 వరకు దరఖాస్తులు స్వీకరించిన తరువాత విచారణ చేపట్టి ప్రతి నెలా దశల వారిగా లబ్దిదారులకు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జూన్ 9న సంక్షేమ సంబురాల సందర్భంగా లబ్ధిదారుల గుర్తింపు, పంపిణీని ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తగా చేపట్టాలని అన్నారు. రెండవ విడత గొర్రెల పంపిణీ, అవకాశం ఉన్న చోట ఇంటి పట్టాల పంపిణీ, బీసి కులవృత్తులకు ఆర్థిక సహాయం, అవకాశం ఉన్న చోట కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేపట్టాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా వైద్యశాఖలో మంచి పనితీరు కనబరిచిన అధికారులకు, ఏఎన్ఎంలకు, ఆశా కార్యకర్తలకు అవార్డులు అందించాలని అన్నారు.
వైద్య శాఖలో పనిచేసే మహిళ ఉద్యోగులకు చీరలు పంపిణీ చేయాలని, ఏఎన్ఎం లకు బీపి యంత్రాలు అందించా లని అన్నారు. 24 జిల్లాలలో కెసిఆర్ న్యూట్రిషన్ పథకాలు ప్రారంభించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా పరిషద్ సీఈఓ శైలేష్, డిఆర్డిఓ శ్రీనివాస్, జిల్లా మహిళా సంక్షేమాధికారి బ్రహ్మాజీ, జిల్లా పశు సంవర్ధకా శాఖాధికారి విజయశేఖర్ రెడ్డి, సహాయ బిసిడబ్ల్యూ నాగరాజ్, డాక్టర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఓగులాపూర్‌లో వైభవంగా బొడ్రాయి పునప్రతిష్ఠ

ప్రత్యేక పూజలు నిర్వహించిన కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి దంపతులు



**చిగురుమామిడి (వాయిస్ టుడే):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఓగులాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ బోయిని శ్రీనివాస్, ఉపసర్పంచ్ కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిల ఆధ్వర్యంలో గ్రామ దేవతలైన శ్రీ లక్ష్మి,భూలక్ష్మి,నభిశిల (బొడ్రాయి)పునప్రతిష్ట బుధవారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా అర్చకులు రాజన్న శర్మ,కిరణ్ శర్మ బృందం ఆధ్వర్యంలో ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ లక్ష్మి,మహాలక్ష్మి,నభిశిల విగ్రహాలను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామదేవతల ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, అందరూ సుఖసంతోషాలతో, పాడిపంటలతో విరజిల్లాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే బొడ్రాయి వేడుకలను అందరూ ఐకమత్యంతో నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. రాత్రి శ్రీ లక్ష్మి లకు పెద్ద ఎత్తున బోనాలకార్యక్రమాన్ని నిర్వహించారు. బొడ్రాయి పున ప్రతిష్ట కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. బొడ్రాయి పున ప్రతిష్ట కార్యక్రమానికి ఏలేటి అంజిరెడ్డి,ఏలేటి అశోక్ రెడ్డి కుటుంబ సభ్యులు 50వేల రూపాయలను సర్పంచ్,ఉపసర్పంచ్ లకు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోయిని శ్రీనివాస్,ఉపసర్పంచ్ కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ కోమటిరెడ్డి జైపాల్ రెడ్డి,రిటైర్డ్ అధికారి తాటిపల్లి ఈశ్వరయ్య,ముస్కు అంజారెడ్డి,వార్డు సభ్యుడు బద్దం సంతోష్ రెడ్డి,బద్దం మోహన్ రెడ్డి, మాధవరెడ్డి,అనంతరెడ్డి, సుధాకర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,గట్టు మధు, అంజయ్య,బీరయ్య,లక్ష్మణ్, జెల్లా రాజయ్య,ముంజ రాజయ్య,దొడ్ల రాజు,ముస్కు మహిపాల్ రెడ్డి, ఏలేటి వెంకట్ రెడ్డి, ఓదెల బాలరాజ్, కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,బూడిద సదాశివ,బద్ధం ప్రవీణ్ రెడ్డి,నారాయణరెడ్డి,ఉల్లి శ్రీనివాస్ గౌడ్,ఉల్లి విగ్నేష్,శంకర్,గుంటి సతీష్,తిమ్మాపూర్ మనం రిపోర్టర్ మునిగంటి అజయ్,కొవ్వంపల్లి అజయ్,జెల్లా వెంకటస్వామి, గ్రామపంచాయతీ కార్యదర్శి మహంకాళి హరీష్,తాటిపల్లి వినయ్,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వేములవాడ పోలీస్ స్టేషన్‌లో ఠాణా దివస్

ప్రజల వద్ద నుండి 76 ఫిర్యాదులు.. సమస్యల పరిష్కారమే లక్ష్యంగా
జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**వేములవాడ, జూన్ 7 (వాయిస్ టుడే):** వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్లో ఉదయం నుండి ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల వద్ద నుండి 76 అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారం కోసం వెనువెంటనే అధికారులకు ఆదేశాలు జారీ చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ప్రజలకు పోలీస్ లపై నమ్మకం కలిగేలా,దివ్యాంగులు, వృద్ధులు,దూరప్రాంతల నుండి తన కార్యాలయనికి రాలేని వారికి చేరువగా వెళ్ళడానికి "ఠాణా దివస్" కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని,గ్రామాల్లో ఎప్పటికప్పుడు కమ్యూనిటీ పోగ్రామ్స్ నిర్వహిస్తు ప్రజలతో మమేకం అవుతూ గ్రామాలలో శాంతి భద్రతను పరిరక్షణకై కృషి చేస్తున్నామని అన్నారు. ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వయంగా స్వీకరించి సమస్యలని అడిగి తెలుసుకుని అట్టి సమస్యల పరిష్కారం కోసం అధికారులను ఆదేశించడం జరిగిందని, తమ పరిధిలో లేని సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకవెళ్తామని,సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతున్నరు. కుంటుంబ సంబంధిత సమస్యలు షీ టీమ్,సఖి సెంటర్ ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ నిర్వహిస్తామన్నారు. భూ సమస్యలలో క్రిమినల్ సమస్య ఉంటే వాటిలో సంబంధించిన అధికారులకి ఆదేశాలు ఇచ్చి ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ భూములను ఆక్రమించే వారిపై క్రిమినల్ కేసులతో పాటు పిడి ఆక్ట్ నమోదు చేయాలని సూచించారు. సివిల్ సమస్యలకు సంబంధించి లీగల్ సర్వీసెస్ అథారిటీ వాళ్ళతో అవగాహన కల్పిస్తాం అన్నారు. ఇరు వర్గాల మధ్య మధ్యవర్తిత్వం చేస్తూ సమస్యలు మేము పరిష్కరిస్తామని డబ్బులు వసూలు చేసే వారిపై మాకు ఫిర్యాదులు వస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు. శాంతి భద్రతలను కాపాడటానికి పోలీస్ శాఖ సమర్థవంతంగా విధులు నిర్వహిస్తుదని,శాంతి భద్రతల కు విఘాతం కలిగిస్తే కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు,జిల్లా ఎస్పీ స్వయంగా తమ దగ్గరికి వచ్చి ఓపికతో తమ ఫిర్యాదులు స్వీకరించడం చాలా సంతోషంగా ఉందన్నారు, డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ వెంకటేష్, ఎస్.ఐ రఫిక్ ఖాన్,వెంకట్రాజం పాల్గొన్నారు.

## దేశంలో ఆదర్శంగా తెలంగాణ ప్రభుత్వం



**చేవెళ్ల, జూన్ 7 వాయిస్ టుడే:** రైతుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని చేవెళ్ల పార్లమెంటు సభ్యులు రంజిత్ రెడ్డి అన్నారు . రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం సర్దార్ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన కోల్డ్ స్టోరేజ్ ని బుధవారం ఆయన జెడ్పిటిసి చైర్మన్ తీగల అనిత రెడ్డి, శాసనసభ్యులు కాలే యాదయ్యలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ రైతుబంధు, రైతు భీమా వంటి సంక్షేమ పథకాలను చేపట్టి దేశంలో ఆదర్శంగా నిలిచారనికొని ఆడారు. రాబోవు రోజుల్లో రైతుల అభివృద్ధికి మరిన్ని పథకాలను.. రైతులు మెరుగైన పంటలు పండించేందుకు వారికి ప్రత్యేకమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే రైతు వేదికల నుంచి ప్రత్యేక శిక్షణ ఇప్పించి నాణ్యమైన మంచి విత్తనాలు, ఎరువుల వాడకం గూర్చి అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అవినాష్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



**వేములవాడ, జూన్ 7 ( వాయిస్ టుడే):** చందుర్తి మండలంలోని మూడపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా జరుగుతున్న శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా జరిగిన కల్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారి దివ్య ఆశీస్సులు తీసుకున్న ఎమ్మెల్యే రమేష్ బాబు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత దేవాలయలను గొప్పగా అభివృద్ధి చేసుకుంటున్నామని అన్ని దేవాలయాల్లో వైభవంగా కల్యాణ మహోత్సవాలను జరుపుకుంటున్నామని అన్నారు. అన్ని గ్రామాల్లో దేవాలయాల్లో ఆధ్యాత్మికత పెంపొం దాలని స్వామివారిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు. ఎం.పి.పి భైరగోని లావణ్య, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస్ రావు, ఫ్యాక్స్ చైర్మన్ జలగం కిషన్ రావు, కౌన్సిలర్ యాచమనేని శ్రీనివాసరావు, సర్పంచ్ చిలుక అంజయ్య, మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లన్న, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతును రాజును చేయడమే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం

మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి



**మక్తల్, జూన్ 7, (వాయిస్ టుడే):** తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సాగునీటి రంగంలో గణనీయంగా మార్పులు వచ్చాయని రైతును రాజు చేయడమే ప్రభుత్వ ధ్యేయమని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం రాజీవ్ బీమా ప్రాజెక్ట్ స్టేజి 2 పంపింగ్ స్టేషన్ ఖానాపూర్ గ్రామం వద్ద తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా సాగునీటి ఉత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ గత తొమ్మిది సంవత్సరాల కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ముఖ్యంగా వ్యవసాయానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని రైతును రాజు చేయడమే ముఖ్యమంత్రి చంద్ర శేఖర రావు ధ్యేయమని అన్నారు. రాజీవ్ బీమా ప్రాజెక్టు ద్వారా నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు నిరంధించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు అలాగే రాజీవ్ భీమా రెండవ దశ పంపింగ్ స్టేషన్ పనులు అయ్యాక నీరు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలలో తెలంగాణ అనేక రంగాలలో అభివృద్ధి సాధించిందని ఇది గుర్తు చేయడానికి దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మనకు నీరు పుష్కలంగా ఉన్నందున పంటలు పండించి అభివృద్ధి సాధిద్దామని కలెక్టర్ తెలి పారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ సర్కిల్ ఎస్ ఈ శివ ధర్మ తేజ, ఈ ఈ సుహాజీవ్ ప్రసాద్, ఏ ఈ అబ్దుల్ రహీం మక్తల్ ఆత్మకూర్ అమ రచింత ఎంపీపీలు జడ్పీటీసీలు ఇరిగేషన్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**మునగాల, జూన్ 7, (వాయిస్ టుడే):** మండల పరిధిలోని కలకోవా గ్రామానికి చెందిన బెల్లంకొండ నాగేశ్వరరావు తండ్రి లింగయ్య ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలు కావడంతో మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ యశోద హాస్పిటల్ కి తరలించి చికిత్స చేస్తుండగా పరిస్థితి విషమించడంతో బుధవారం మృతి చెందడం జరిగినది. మృతునికి భార్య కృష్ణవేణి తో పాటు, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పాప ఇంటర్మీడియట్ చదువుతుండగా, బాబు 10వ తరగతి చదువుతున్నారు. నాగేశ్వరావు మృతి తో కలకోవలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## ఆరెకటికల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

ఆరెకటికల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి జగదీశ్ రెడ్డి



**సూర్యాపేట, జూన్ 7, (వాయిస్ టుడే):** ఆరెకటికల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని విద్యుత్ శాఖ మంత్రి జి, జగదీశ్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని21వ వార్డు లో తహశీల్దార్ కార్యాలయం పక్కన ఎస్ డి ఎఫ్ నిధులు 25 లక్షల వ్యయంతో ఆరెకటికల భవన నిర్మాణానికి బుధవారం మంత్రి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం కుల వృత్తులపై ఆధారపడుతూ జీవిస్తున్న వృత్తిదారులకు ప్రభుత్వం ఆర్థికంగా ప్రోత్సహించేందుకు వారి స్థితి గతులు మెరుగుపడేందుకు కుటుంబానికి లక్ష రూపాయలు ప్రకటించారని అన్నారు. గత ప్రభుత్వాలు కుల వృత్తుల సంక్షేమాన్ని విస్మరించిందని ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం కులవృత్తులకు అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, వైస్ చైర్మన్ పుట్టా కిషోర్, 21 వ వార్డు కౌన్సిలర్ పోలగాని కవితా బాల గౌడ్,ఆరెకటికల సంఘం జిల్లా అధ్యక్షుడు పండరీనాథ్, గౌరవాధ్యక్షుడు శంకర్ లాల్, పట్టణ అధ్యక్షుడు కోయల్ కార్ నాగయ్య, వైస్ ప్రెసిడెంట్ సజ్జన్ లాల్, సెక్రెటరీ జమలాపూరి రవీందర్, జాయింట్ సెక్రెటరీ కోయల్ కార్ ఈశ్వర్ జీ, కోశాధికారి టింగిల్ కార్ శ్రీను, యూత్ ట్రెజరర్ జమలాపూరి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని



**కరీంనగర్, జూన్ 07,(వాయిస్ టుడే):** వీకన్వెన్షన్ హల్ లో సాగునీటి దినోత్సవం సందర్భంగా.. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గౌరవ బిఆర్ ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మరియు సుడా చైర్మన్ జీవీ రామకృష్ణారావు కరీంనగర్ గౌరవ నగర మేయర్ యాదగిరి సునీల్ రావు గారు. కరీంనగర్ మండల్ అధ్యక్షులు శ్యాంసుందర్ రెడ్డి గారు మరియు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మధు, వైస్ చైర్మన్ ఉప్పు రాజశేఖర్ బొమ్మకల్ సర్పంచ్ పురుముల్లా శ్రీనివాస్ తోపాటు పాల్గొన్నారు.

## లివరి కొయ్యలపై రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించాలి



**మునగాల, జూన్ 07(వాయిస్ టుడే):** వేసవిలో వరి కొయ్యలకు నిప్పు పెట్టకుండా రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి వీరశేఖర్ , సహాయ కార్యదర్శి కాసర్ల రాజేష్ అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. వరి కొయ్యలకు నిప్పు పెట్టడం వల్ల జరిగే అనర్థాలపై ముందుగా అధికారులు తగిన సూచనలు చేయాలని అన్నారు. దీని వల్ల భూసారం దెబ్బతిని పంట దిగుబడి తగ్గే అవకాశాలు ఉన్నాయని అన్నారు. వాటిని దుక్కి దున్నడం వల్ల పంటలకు పోషకాలు సంవృద్ధిగా అందడం వల్ల అధిక దిగుబడి వస్తుందన్నారు. అలాగే వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయ్యాని అన్నారు. రైతులు తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.

# కేసీఆర్ నాయకత్వనా బ్రహ్మాండంగా అభివృద్ధి

## సాగునీరు, త్రాగునీరు గోసలు తీర్చిర్రు.. ప్రజలందరూ కేసీఆర్ వెంట నిలబడాలి: ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



**వరంగల్, (వాయిస్ టుడే):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో బాగంగా నేడు తెలంగాణ సాగునీటి దినోత్సవం కార్యక్రమం ఆటోనగర్ లక్ష్మిగార్డెన్స్ లో జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నన్నపునేని నరేం దర్ హాజరవగ డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్, ఆర్డీవో మహేందర్, కార్పొరేటర్లు కావటి కవిత రాజు యాదవ్, దిడ్డి కుమారస్వామి, భోగి సువర్ణ సురేష్,సురేష్ జోషి, మాజీ కార్పొరేటర్ యేలుగం సత్యనారాయణ, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...

- తెలంగాణ రాకముందు పరిస్థితి ఎట్లా ఉంది నేడు ఎట్లా ఉంది అని మన కళ్ళముందు కనపడుతుంది
- నాడు నీటి కోసం గోసలు పడ్డాం...పంటలకు నీరు లేక ఒక్క పంట పండించడానికి రైతు అల్లాడి పోయేవారు కానీ నేడు ఎంత గొప్పగా నీరు అందుతున్నది అనేది మనకందరికీ తెలుసు
- తూర్పు నియోజకవర్గంలో 575కోట్లతో ఇంటింటికి నల్లా ఇవ్వడం జరిగింది
- సాగునీటి ద్వారా 10కోట్లతో వడ్డేపల్లి, కొత్తపేట, గుండం చెరువు,ఉర్సు,బెస్తం చెరువులు అభివృద్ధి చేసాం,మరికొన్ని చేస్తున్నాం
- చెరువుల పునరుద్దరణ జరిగితే అన్ని కాలాలలో నీళ్లు సమృద్ధిగా ప్రజలకు అందుతాయి అనే గొప్ప ఆలోచనతో మిషన్ కాకతీయ కార్యక్రమాన్ని చేపట్టి నేడు ఆ ఫలితాలను పొందుతున్నాం
- మనిషిని నిత్యం అన్నం లేకపోయినా ఉంటాడేమో కానీ నీరు లేకుండా ఉండలేరు
- కేసీఆర్ రాబోయే రోజుల్లో నీటి అవసరాన్ని బట్టి కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి తెలంగాణలో మూడు పంటలకు నీరు అందించి తెలంగాణను అన్నపూర్ణగా మార్చారు
- ఎస్సారెస్పీలో వచ్చే నీటిని గతంలో మన నియోజకవర్గానికి త్రాగునీరుగా వాడుకునే వారు నేడు త్రాగు నీరు సమస్య తీరింది నేడు అదే ఎస్సారెస్పీ నీటిని సాగు నేరుగా వాడుకుంటున్నాం బ్రహ్మాండంగా పంటలు పండిస్తున్నారు
- చెరువుల పునరుద్దరణ,మంచి నీరు అందించడం అనేది కేసీఆర్ నాయకత్వనా సాధ్యమైంది తప్ప గతపాలకులకు చేతకాలేదు
- గతంలో మనకు మూడు రోజులు ఒకసారి నీళ్లు వచ్చేవి నేడు ఆ దుస్థితి లేదు
- మిషన్ భగీరధ ద్వారా రూపాయి నల్లా ఇచ్చిన చరిత్ర కేవలం కేసీఆర్ది
- తెలంగాణ ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా కేసీఆర్ నాయకత్వన నడుస్తున్నాం
- తెలంగాణ ప్రభుత్వం మత్స కారులకు చేప పిల్లలను అందిస్తున్నారు
- చెరువు మీద ఆధారపడిన ప్రతి ఒక్కరికి కేసీఆర్ తెలంగాణ ప్రభుత్వం బాసటగా నిలుస్తుంది
- కాంగ్రెస్ ప్రభుత్వంలో చిన్న వడ్డే పల్లి చెరువును,కొత్త చెరువును కబ్జా చేశారు
- కేసీఆర్ అన్ని రకాలుగా సబ్బండవర్గాలను ఆదుకుంటున్నారు
- సంక్షేమంలో ఆసరా, కేసీఆర్ కిట్, చేప పిల్లలు,గోర్లు ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందించి ప్రజలను కడుపులో పెట్టుకొని చూస్కుంటున్న మహా నాయకుడు కేసీఆర్
- తిన్న రేవును తలవాలంటరు కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలు యాదిపెట్టుకొని కేసీఆర్ వెంట నిలబడాలి
- నియోజకవర్గ ప్రజలకు అతి త్వరలో డబల్ బెడ్ రూమ్ అందిస్తాం
- దళిత బంధు 1100వందల మంది ఇస్తాం.
- గృహలక్ష్మి పథకం ద్వారా నిరుపేద ప్రజలకు 3 లక్షల రూపాయలు అందించబోతున్నాం. పేద ప్రజలకు ఎం కావాలో కేసీఆర్ తెలుసు. తెలంగాణ ప్రభుత్వం, కేసీఆర్ ఎవ్వరు మరవద్దు ఆయన వెంట నిలబడి చేసిన ప్రగతిని సంక్షేమాన్ని వివరించాలి



## మాకేవ్వరు లేరు... మా దేవుడు కేసీఆర్రే... వృద్ధ దంపతులు కన్నీళ్లు పెట్టుకున్న ..!..

ఓదార్చిన ఎమ్మెల్యే కోరుకంటి చందర్

**పెద్దపెల్లి జిల్లా, గోదావరిఖని, (వాయిస్ టుడే):** మాకోసం ఎవ్వరు రాలే ... నువ్వచ్చిన కోడుకా .. మాకు ఎవ్వరు లేరు సిఎం కేసీఆర్ ఇస్తున్న ఫించన్ తోనే బతుకుతున్నాం అంటూ వృద్ధ దంపతులు కన్నీళ్లు పెట్టుకున్నారు. బుధవారం రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలు రామగుండం దశాబ్ది యాత్రలో భాగంగా టిటిఎస్ అంతర్గాంలో ఇంటింటికి పాదయాత్ర చేసారు. వృద్ధులు లచ్చమ్మ రాజయ్య ఇంటికి వెళ్లినా ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ను చూసి వృద్ధులు కన్నీళ్లు పెట్టుకున్నారు. ఎమ్మెల్యే ను ఆశీర్వదించారు. సిఎం కేసీఆర్ ఇస్తున పింఛన్లోనే బతుకుతున్నాం..కేసీఆర్ మా దేవున్నారు. మేము బతికినంత కాలం కేసీఆర్కు ఓటేస్తామనన్నారు. వారిని ఎమ్మెల్యే చందర్ ఓదార్చి ఏ కష్టమున్న మీకు నేనున్నాని ధైర్యం చెప్పారు.

## ఆర్థిక ఇబ్బందితో ఆత్మహత్య చేసుకున్న కుటుంబానికి 50 కిలోల బియ్యం నిత్యవసర వస్తువులు సహాయం

నిరుపేద కుటుంబానికి సీతారామ సేవా సమితి సహాయం



**పెద్దపెల్లి జిల్లా, గోదావరిఖని, (వాయిస్ టుడే):** చైతన్యపురి కాలనీలో నివాసం ఉండే గాజుల ప్రశాంత్ పెయింటింగ్ వర్కర్ గత నెల ఆర్థిక ఇబ్బందులతో గోదావరి నదిలో దూకి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. అతనికి తల్లి ఎల్లమ్మ, భార్య సుమలత, ముగ్గురు కుమార్తెలు శ్రీనిధి, రక్షిత, రష్మి లు చాలా దయనీయ పరిస్థితిలో జీవనం సాగిస్తున్నారని తెలుసుకున్న సీతారామ సేవా సమితి సహాయం చేయడానికి ముందుకు రావడం జరిగింది. ఈ సందర్భంగా సీతారామ సేవా సమితి సభ్యులు అక్షయ శ్రీధర్ వారి కుటుంబ సభ్యులు గాజుల ప్రశాంత్ కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు మూడు నెలలకు సరిపడ వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గాజుల ప్రశాంత్ కుటుంబ సభ్యులు సీతారమ సేవా సమితి సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీతారామ సేవాసమితి సభ్యులు గోలివాడ చంద్రకళ, కంది సుజాత, పొన్నం రాజమణి, మేడగోని స్వప్న, పెగడపల్లి స్వప్న లతోపాటు గోపగోని సతీష్ గౌడ్ పాల్గొన్నారు.

## వేములవాడ ప్రాంతీయ దవాఖానకు లక్ష్య సర్టిఫికేట్



**వేములవాడ, జూన్ 7, (వాయిస్ టుడే):** కేంద్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మక నిర్వహించే లక్ష్య సర్టిఫికేషన్లో ప్రసూతి విభాగంలో రెండు అంశాలపై లేబర్ రూమ్, మెటర్నటీ ఆపరేషన్ థియేటర్ లో గర్భిణీలకు అందిస్తున్న సేవలు, సర్వీస్ ప్రొవిజన్, పేషెంట్ రైట్స్, ఇన్పుట్స్, సపోర్ట్ సర్వీస్, క్లినికల్ సర్వీసెస్, ఇన్ఫెక్షన్ కంట్రోల్, క్వాలిటీ మేనేజ్మెంట్, అవుట్ కమ్స్ ఇలా 8 అంశాలపై నేషనల్ టీం పరిశీలించి మార్కులు వేశారు. ప్రతి విభాగంలో 100 మార్కుల గాను 86% తో లక్ష్య సర్టిఫికెట్ పొందడం జరిగింది. ఈ సర్టిఫికేషన్ పొందడం వల్ల సంవత్సరానికి 3 లక్షల బహుమతిని అందజేస్తారు. ఇలా మూడు సంవత్సరాలు ఇస్తారు. ఈ నగదు బహుమతిని దవఖాన అభివృద్ధికి కొరకు వాడుకోవలసి ఉంటుందని మెడికల్ సూపరింటెండెంట్ ఆర్, మహేష్ రావు అన్నారు, మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, ఎమ్మెల్యే రమేష్ బాబు, జిల్లా కలెక్టర్ అమరావతి జయంతి ప్రోత్సాహం వల్లే ఈ సర్టిఫికేషన్ సాధించగలిగాం. అలాగే డాక్టర్లు, సిబ్బంది అందించిన సహకారం వల్లే ఇది సాధ్యమైందని అన్నారు.

## బీమా క్లైం డబ్బులను అందజేసిన పురుషుల పొదుపు సంఘం సభ్యులు



**సైదాపూర్ (వాయిస్ టుడే):** సైదాపూర్ పురుషుల పొదుపు సమితి పరిధిలోని ఆకునూర్ పురుషుల పొదుపు సంఘంలో సభ్యులు అయిన కొల్ల శంకర్ రెడ్డి గారు ఇటీవల మరణించినందున వారి కుటుంబ సభ్యులకు అభయనిధి విపత్సాహాయం 10,000/- రూపాయలు మరియు పొదుపులు 6,150/- రూ,,లు బోనస్ 1,245/- రూ,,లు సంఘ అధ్యక్షులు జెల్ల శ్రీనివాస్ సమితి అధ్యక్షులు పోగు రమేష్ గారు,ఉపాధ్యక్షులు నాగిరెడ్డి సంపత్ రెడ్డి మరియు పాలక వర్గ సభ్యులు గౌరవేని శ్రీనివాస్, కొల్ల రాజిరెడ్డి నాగిరెడ్డి సంపత్ రెడ్డి, ఎం. డి ఆజిమియా, ఏజ్జ పర్శరాములు , ఉప్పుల మాధవరెడ్డి,నాగిరెడ్డి రాంరెడ్డి, మ్యాదర రమేష్, గౌరవేని యాదగిరి, సమితి గణకులు అనగోని వీరన్న, సంఘ గణకులు మ్యాధర రాజమౌళిగారల చేతులమీదుగా అందచేయడం జరిగింది.

## అప్పులు తీర్చలేక ఉరివేసుకొని రైతు ఆత్మహత్య



**దుబ్బాక (వాయిస్ టుడే):** సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలోని చెల్లాపూర్ గ్రామానికి చెందిన ఒక రైతు అప్పు తీర్చలేక ఉరివేసుకొని ఆత్మహత్య కు పాల్పడ్డాడు చేసిన అప్పులు తీర్చలేక వేసిన మూడు బోర్లలో సుక్క నీరు పడకపోవడంతో ఓ రైతు తన వ్యవసాయ పొలం వద్ద చెట్టుకు చీరతో ఊరి పెట్టుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం సాయంత్రం దుబ్బాక మున్సిపల్ పరిధిలోని చెల్లాపూర్ వార్డులో చోటుచేసుకుంది దుబ్బాక SI బత్తుల మహేందర్. తెలిపిన వివ రాలు ఇలా ఉన్నాయి చెల్లాపూర్ రెండో వార్డ్ చెందిన కంకణాల లక్ష్మయ్య(67) అనే రైతు తనకున్న వ్యవసాయ పొలంలో మూడు బోర్లు వేశాడు మృతుని భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం పంపినట్లు దుబ్బాక SI బత్తుల మహేందర్ వివరాలు తెలిపారు.

## విశ్వబ్రాహ్మణులు దరఖాస్తు చేసుకోవాలి



**మంచిర్యాల, జూన్ 07(వాయిస్ టుడే):** చేతివృత్తులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే లక్ష రూపాయల సహాయం కొరకు విశ్వబ్రాహ్మణులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విశ్వబ్రాహ్మణ/ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు మడుపు రాంప్రకాష్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని కుల చేతివృత్తుల వారికి ప్రభుత్వం లక్ష రూపాయలు సహాయం అందించాలని నిర్ణయించిందన్నారు. విశ్వబ్రాహ్మణులు ఈనెల 20వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి ప్రభుత్వం లక్ష రూపాయలు సహాయం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్షులు మట్టల రమేష్ మరియు పెద్దపల్లి పురుషోత్తమా చారి శ్రీరామోజు రాజేశ్వర్, కోటోజు రమేష్. కొక్కొండ రమణయ్య శ్రీపాద రవి ఆకనపల్లి మధు. చింతల మల్లేష్ పొడిశెట్టి నాగేందర్ కొత్త వడ్ల హనుమంతు శ్రీరామోజు రమేష్ పిన్నోజు కృష్ణమూర్తి అందే శ్రావణ్, సీలోజు సాగర్ పాల్గొన్నారు .

## ఊరూర చెరువుల పండుగ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజా ప్రతినిధులు ముందంజలో ఉండాలి

జిల్లా కలెక్టర్ పమేలా సత్పథి



**భువనగిరి, జూన్ 7, (వాయిస్ టుడే ప్రతినిధి):** నేడు నిర్వహించే ఊరూర చెరువుల పండుగ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధుల సహకారంతో ప్రజలందరినీ భాగస్వామ్యం చేసి కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పథి అధికారులను ఆదేశించారు. బుధవారం కాన్ఫరెన్స్ హాలులో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, మండల స్పెషల్ ఆఫీసర్లు,నీటి పారుదల శాఖ ఇంజనీర్లు, తహసిల్దారులతో ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమ ఏర్పాట్లను ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో అంగన్వాడి, స్వయం సహాయక మహిళ సంఘాల సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో గ్రామాలలో ప్రతి ఒక్కరు పాల్గొనేలా క్షేత్రస్థాయిలో ఏర్పాటు చేయాలని, గ్రామాలలో అందరికీ తెలిసే విధంగా ప్రచారం చేయాలని తెలిపారు. ఉదయం 11.00 గంటలకు పూజా కార్యక్రమాలలో స్పెషల్ ఆఫీసర్లు, సంబంధిత అధికారులు తప్పకుండా పాల్గొనాలని సూచించారు. సాయంత్రం 4.00 గంటలకు చెరువుల వద్దకు ప్రజలందరూ కలిసి ర్యాలీలాగా వెళ్లేలా కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. చెరువుల వద్ద భద్రత ఏర్పాట్లు చేయాలని,ఈతగాళ్ళను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు.రాత్రి 8 లోగా భోజన కార్యక్రమాలతో సహా పూర్తి చేసుకుని కార్యక్రమాన్ని ముగించాలని సూచించారు.

## రామక్కపేట పి హెచ్ సి పరిధిలోని పలు గ్రామాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వ్యాక్సినేషన్ అధికారి



**దుబ్బాక (వాయిస్ టుడే):** సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల రామక్కపేట %ూఆజ% పరిధిలో చికోడు మరియు గంభీర్ పూర్ గ్రామాలను సందర్శించిన జిల్లా వ్యాక్సినేషన్ అధికారి డాక్టర్ సాయిరాం వాక్సినేషన్ గురించి ఏ విధంగా ఇస్తున్నారు అని తెలుసుకొని వారికి తగు సూచనలు చేశారు ప్రజల ఆరోగ్యం ముఖ్యమని వాక్సినేషన్ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ANMలను ఆశ వర్కర్లకు సూచనలు చేశారు వ్యాక్సినేషన్ చల్లని ప్రదేశంలో ఉండే విధంగా చూసుకోవాలని ప్రతి ఇంటింటికి వాక్సినేషన్ గురించి తెలిసే విధంగా PHC మెడికల్ ఆఫీసర్ హిమాబిందు, సిబ్బంది భాస్కర్, శ్రీధర్ గౌడ్ ANM జయంతి, పద్మ, ఆశా వర్కర్స్ జయమ్మ, వసుంధర, తదితరులు పాల్గొన్నారు..

## మాదాపురంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు



**తుర్కపల్లి, (వాయిస్ టుడే 7 జూన్):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు తుర్కపల్లి మండలం మాదాపురం గ్రామంలో ఆలేరు నియోజకవర్గం స్థాయి దశాబ్ది ఉత్సవాలు. సాగునీటి దినోత్సవం వేడుకలకి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గొంగిడి సునీత మహేందర్ రెడ్డి , జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ శ్రీ ఎలిమినేటి సందీప్ రెడ్డి , అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి , డిఆర్డిఓ నాగిరెడ్డి , వైస్ చైర్మన్ బిక్కు నాయక్ , స్థానిక ఎంపీపీ బి సుశీల రవీందర్ , జిల్లా అధికారులు మరియు నియోజకవర్గ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ముగ్గురి పేదింటి ఆడబిడ్డలా పెళ్లికి పుస్తె మెట్టెలు అందజేత..! ఎమ్మెల్యే చందర్



**పెద్దపెల్లి జిల్లా, గోదావరిఖని, (వాయిస్ టుడే):** కష్టం ఉందన్న అంటే నేనున్నానంటూ తమ అభయహస్తాన్ని అందిస్తు పేదవాళ్లకు ఆసరా నిలుస్తున్నారు రామగుండం శాసన సభ్యులు కోరుకంటి చందర్ రామగుండం నియోజకవర్గం లో ఎవరికైనా కష్టం వచ్చిన ముందుండి వారికి సహాయసహకారాలు అందిస్తు ప్రజలందరి మన్ననలు పొందుతున్నారు. పాలకుర్తి మండలం గుంటూరుపల్లి గ్రామానికి చెందిన చిలుముల పార్వతి శంకరయ్య కుమార్తే లాస్య నిరుపేద యువతి వివాహం ఈ నెల 8 వ తేదిన జరగనుండగా ఆకెనపల్లి గ్రామానికి చెందిన మందరనేని మల్లయ్య గట్టమ్మ కుమార్తె రేవతి వివాహనికి ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తల్లి తండ్రులు లక్ష్మి-మల్లయ్య విజయమ్మ పౌండేషన్ ద్వారా పుస్తె మెట్టెల ను ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వారి నివాసంలో అందించారు. అధే విధంగా 33 బబ్బరె కనకలక్ష్మి శంకర్ ల కుమార్తె సంకీర్తన వివాహనికి విజయమ్మ పౌండేషన్ ద్వారా అందించారు. కార్యక్రమం లో కార్పోరేటర్ దొంత శ్రీనివాస్ చిలుము ల నాగరాజు విజయమ్మ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ ఎడెల్లి శ్యామ్, సిద్దార్థ్ పాల్గొన్నారు

## పలు గ్రామాల్లో రథయాత్ర ద్వారా సంక్షేమ పథకాల ప్రచారం



**దుబ్బాక (వాయిస్ టుడే):** సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలంలో పలు గ్రామాల్లో బుధవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవల సందర్భంగా దుబ్బాక నియోజకవర్గం సీనియర్ నాయకులు, ప్రజాహిత ఫౌండేషన్ అధినేత ఆదేశానుసారం మామిడి మోహన్ రెడ్డి ,చెల్లాపూర్, దుంపలపల్లి ,రాజక్కపేట్, వడ్డెర కాలనీ ,బలవంతపూర్ ,పద్మశాలి గడ్డ, నార్లంగి గడ్డ ,పెద్ద గుండవెల్లి, అప్పనపల్లి, వివిధ గ్రామాలలో గడప గడపకు తెలంగాణ రాష్ట్ర మంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి పథకాలను రథయాత్రతో ఊరూరా తిరుగుతూ సంక్షేమ పథకాలను సంక్షేమ పథకాలను మైక్ సెట్ ల ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నారు, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు బి.ఆర్.ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# కుల వృత్తుల వారిని ప్రోత్సహించి అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ఆర్థిక సహాయం

## జిల్లా కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి గంగుల కమలాకర్

**భువనగిరి, జూన్ 7 (వాయిస్ టుడే ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది అవతరణ ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 9న నిర్వహించనున్న సంక్షేమ దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రంలో వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఆయన ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ కులవృత్తులలో ఉన్నవారికి ఆర్థిక సహాయం అందించి వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం,బ్యాంకు లింకేజీ లేకుండా లక్ష రూపాయల గ్రాంటును అందించే కార్యక్రమానికి సంబంధించి మంత్రి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో కలిసి ఆదేశాలు జారీ చేశారు. ఆ రోజు కనీసం 50 యూనిట్లు గ్రౌండ్ చేయాలని కలెక్టర్లకు తెలిపారు. మంచిర్యాలలో ముఖ్యమంత్రి స్వయంగా వారి చేతుల మీదుగా చెక్కులను అందించి,ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలియజేశారు. కులవృత్తులలో కొనసాగుతున్న వారిని అభివృద్ధి చేసేందుకు,వారికి ఆర్థిక



సహాయాన్ని అందించడానికి ప్రభుత్వం ఈ పథకాన్ని రూపొందించిందని ఆయన పునరుద్ఘాటించారు. పథకం దుర్వినియోగానికి ఆస్కారం లేకుండా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

ఇది నిరంతర కార్యక్రమని, దీని కింద లబ్ధిదారులను గుర్తించి ప్రతినెలా 15వ తేదీన లబ్ధిదారులకు సంబంధిత ఎమ్మెల్యేలచే చెక్కులు పంపిణీ చేస్తామని మంత్రి తెలిపారు. అయితే ఈ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో మాత్రమే స్వీకరిస్తామని ఆయన స్పష్టం చేశారు.రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించాలని కలెక్టర్లను మంత్రి కోరారు.

సంగారెడ్డి నుంచి వీసీకి హాజరైన ఆర్థికశాఖ మంత్రి టీ.హరీశ్‌రావు మాట్లాడుతూ నిరుపేద చేతివృత్తిదారులను గుర్తించి వారికి ఆర్థిక చేయూతనిచ్చేలా కలెక్టర్లు అత్యంత శ్రద్ధ వహించాలని కోరారు.

**ఆరోగ్య దినోత్సవ సమీక్ష గురించి**

ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలు నిర్వహిస్తున్న ఆర్థిక మంత్రి టి.హరీశ్‌రావు ఆరోగ్య దినోత్సవ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ నెల 14వ తేదీన ప్రతి నియోజకవర్గంలో 15 మంది గర్భిణులను గుర్తించి కేసీఆర్ పౌష్టికాహార కిట్లను పంపిణీ చేయాలని తెలిపారు. ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లకు చీరలు, బీపీ తనిఖీ పరికరాల పంపిణీకి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్‌లకు సూచించారు. ఐదు కేటగిరీల కింద మెరిటోరియస్ సర్టిఫికెట్లను ఆరోజు వైద్య నిపుణులకు పంపిణీ చేస్తారు. అవార్డు గ్రహీతల గుర్తింపును కలెక్టర్లు పూర్తి చేయాలి. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజాప్రతినిధులతో పాటు వైద్య, నర్సింగ్ కళాశాలల విద్యార్థులు పాల్గొనాలన్నారు. డయాలసిస్, కంటి వెలుగు తదితర వ్యాధులతో చికిత్స పొందిన రోగులు తమ అనుభవాలను కార్యక్రమంలో పంచుకునేందుకు అనుమతించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పథి,జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసేందుకే కాళేశ్వరం ప్రాజెక్టు రూపకల్పన

## భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

**భువనగిరి, జూన్ 7 (వాయిస్ టుడే ప్రతినిధి):** ప్రపంచంలోనే ఎత్తైన కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టని, దానిని పూర్తి చేసి తెలంగాణలోని రైతన్నలకు సాగునీరు అందించిన ఘనత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దేనని భువనగిరి శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం భువనగిరి పట్టణంలోని వైఎస్ఆర్ ఫంక్షన్ హాలులో జిల్లా నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో భువనగిరి నియోజకవర్గ సాగునీటి ఉత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా భువనగిరి శాసనసభ్యులతో పాటు జిల్లా కలెక్టరు పమేలా సత్పథి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ, సాగునీటి రంగంపై ఇంత గొప్ప కార్యక్రమాలను నిర్వహించుకోవడం చాలా సంతోషించదగిన విషయమని అన్నారు. 2014 ముందు సాగు నీటికి ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నామని, తెలంగాణ రాష్ట్రం వచ్చాక తాగు సాగునీరు ఇబ్బందులు తొలిగాయన్నారు. సాగునీటి సమస్యల నివారణ కోసం కార్యాచరణను పకడ్బందీగా అమలు చేశారని, మిషన్ కాకతీయ చేపట్టి చెరువులలో పూడికలు తొలగించడంతో నేడు చెరువులు కళకళలాడుతున్నాయని, మిషన్



కాకతీయ చాలా సక్సెస్ కార్యక్రమమని, ఎండా కాలంలో కూడా చెరువులు లోతుగా నీళ్లతో ఉన్నాయంటే ఆయన చేపట్టిన మిషన్ కాకతీయ ముందు చూపు కార్యక్రమమేనని ఆయన అన్నారు. బీబీనగర్, భువనగిరి చెరువులు కళకళలాడుతున్నాయని, కాళేశ్వరం ప్రాజెక్టు ఎవరూ ఊహించలేదని, అసలు భువనగిరి నియోజక వర్గానికి గోదావరి నీళ్లు వస్తాయనే విషయం ఎవరూ ఉహించనిదన్నారు. ప్రపంచంలోనే ఎత్తైన లిఫ్ట్ ఇరిగేషన్ కాళేశ్వరం ప్రాజెక్టుతో ముఖ్యమంత్రి అసాధ్యాన్ని సుసాధ్యం చేశారని అన్నారు. నేడు మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి మంచి నీళ్లు అందుతున్నాయని అన్నారు. రైతు బాగుంటేనే గ్రామంలో అందరు బాగుంటారని, దీన్ని దృష్టిలో వుంచుకొని రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం రైతుబంధు, రైతుబీమా,పెట్టుబడి సహాయం, రైతు కళ్లాలు,సకాలంలో విత్తనాలు, ఎరువుల ఏర్పాటుతో రైతు సంక్షేమం కోసం పాడుతున్నదన్నారు. జిల్లా కలెక్టరు పమేలా సత్పథి మాట్లాడుతూ, కాళేశ్వరం తెలంగాణకు గర్వకారణమని, నీళ్లు, నియామకాల కోసమే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ రావడం జరిగిందని, గతంలో సాగు, తాగు నీరు సరిగా లేదని, నీటి కొరకు పోరాటం జరిగిందని,దానిని దృష్టిలో వుంచుకునే ముఖ్యమంత్రి కాళేశ్వరం లిఫ్ట్ ప్రాజెక్ట్ చేపట్టారన్నారు. 1500 కి.మీ. దూరం నుండి గోదావరి నీళ్లు మన రాష్ట్రంలో అందరికి అందించడం మామూలు విషయం కాదని, కోటి 80 లక్షలకు సాగునీరు లక్ష్యమని అన్నారు. సాగునీటి కెనాల్స్ ద్వారా, నీటి పథకాల ద్వారా పచ్చదనం పెరిగిందని, వరి సాగుకు గతంలో ఒక సీజన్ వానాకాలం వుంటే, జిల్లాలో 50 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సామర్థ్యం నుండి రెండు సీజనులలో ఒక్కొక్క సీజనుకు 5 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పెరిగిందన్నారు. 24 గంటల ఉచిత విద్యుత్‌ను రైతులకు అందించిన ఘనత సీఎం కేసీఆర్ కేసీఆర్ దేనని ఆమె అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తొమ్మిదేళ్లలో రాష్ట్రం అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి చెందిందని ఆమె అన్నారు. ఈ సందర్భంగా సాగునీటి రంగంలో కృషి చేస్తున్న నీటి పారుదల ఇంజనీర్లు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. అనంతరం జూలూరు గౌరీశంకర్ రచించిన "నా తెలంగాణ కోటి ఎకరాల మాగాణం" రచనను ఆవిష్కరించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సాగునీటి సంక్షేమ కార్యక్రమాలను తెలియచేసే వీడియో చిత్రాన్ని ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు,జిల్లా పరిషత్ కార్య నిర్వహణ అధికారి సి.హెచ్.కృష్ణారెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అమరేందర్ గౌడ్, జడ్పిటిసిలు బీరుమల్లయ్య, పుష్పలత, ప్రణీత, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేందర్రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, మండల స్పెషల్ ఆఫీసర్లు,నీటి పారుదల శాఖ డిఇ, ఎఇలు, రైతులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ, పాలమూరు జిల్లాలకు తీవ్ర అన్యాయం

**మహబూబ్ నగర్, జూన్ 7, (వాయిస్ టుడే ):** వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రారంభించిన SLBC టన్నెల్ ప్రాజెక్టు పనులను తెలంగాణ రాష్ట్రం వచ్చాక బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టలేదని.. కుట్రపూరితంగానే ఆ ప్రాజెక్ట్ పనుల్ని నిర్లక్ష్యం చేసి పాలమూరు, నల్గొండ జిల్లాల ప్రజలకు తీరని ద్రోహం చేసిందని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క సంచలన ఆరోపణలు చేశా రు. తన పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా.. బుధవారం అచ్చంపేట మండలం ఎస్ఎల్‌బీసీ టన్నల్‌ను భట్టి విక్రమార్క పరిశీలించారు. సొరంగ మార్గంలోకి క్రేన్‌లో వెళ్లి జరిగిన పనుల్ని పరిశీలించిన అనంతరం.. పనుల పురోగతి వివరాలు సైట్ ఇన్చార్జి ఆర్పీ సింగ్‌ని అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత మీడియాతో ఆయన మాట్లాడుతూ.. గ్రావిటీ ద్వారా నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు, వందల గ్రామాలకు తాగునీరు ఇచ్చే విధంగా డిజైన్ చేసిన ఈ ప్రాజెక్టును.. ప్రత్యేక తెలంగాణ వచ్చాక బీఆర్ఎస్ ప్రభుత్వం రెట్టింపు స్పీడుతో పూర్తి చేయాల్సిందని, కానీ ఈ ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యం కారణంగా పది సంవత్సరాలుగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. పది సంవత్సరాల్లో మిగిలున్న పది కిలోమీటర్ల సొరంగ మార్గాన్ని పూర్తి చేయకుండా.. ప్రభుత్వం దున్నపోతు నిద్రపోతున్నట్టుగా పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వకుండా, కావాలని ఈ ప్రాజెక్టును పెండింగ్‌లో పెట్టిందని భట్టి విక్రమార్క ఆరోపించారు. టన్నెల్ బోర్ నాలుగు సంవత్సరాలుగా పనిచేయడం లేదని తెలిసినా.. ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. రూ. 2,259 కోట్లతో పూర్తి కావాల్సిన ఈ ప్రాజెక్టు.. బిఆర్ఎస్ ప్రభుత్వం కాలయాపన చేయడం వల్ల అంచనా వ్యయం రూ.4776 వేల కోట్లకు పెరిగిందన్నారు.

# దేశానికే రోల్ మాడల్‌గా తెలంగాణ ఇరిగేషన్

## అపర భగీరధుడు సీఎం కేసీఆర్: ప్రభుత్వ విప్ రేగా కాంతారావు





**అశ్వాపురం, జూన్ 7, (వాయిస్ టుడే న్యూస్)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం లోని బిజీ కొత్తూరు గ్రామంలోని సీతారామ ప్రాజెక్టు పంప్ హౌస్ దగ్గర రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సాగునీటి దినోత్సవం కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే , బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు , ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర వ్యాప్తంగా ఇరిగేషన్ శాఖ సాధించిన విజయాల ప్రగతి నివేదికను వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గోదావరి జలాలను సద్వినియోగం చేసుకుంటూ ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు సీఎం కేసీఆర్ చేపట్టిన సీతారామ ప్రాజెక్టు, సీతమ్మ బ్యారేజీలు జిల్లాకు తలమానికంగా నిలిచాయని, రూ. 13,057,98 కోట్లతో చేపడుతున్న సీతారామ ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు మహబూబాబాద్ జిల్లాలోని 6.74 లక్షల ఎకరాలకు సాగునీరు అందించనున్నారు అని, భద్రాద్రి జిల్లాలో 1,63,770 ఎకరాల భూములకు సాగునీరు అందనుంది అని అన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం ఇప్పటికే రూ.6,333 కోట్లు ఖర్చు చేసింది అని, త్వరలోనే సీతారామ ప్రాజెక్టు అందుబాటులోకి రానున్నదని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత పెండింగ్ ప్రాజెక్టులు అన్నీ పూర్తి చేసేదందుకు శ్రీకారం చుట్టి సాగునీరు అందిస్తున్నారు. ముఖ్యంగా ఇరిగేషన్ రంగానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రతి ఎకరానికి సాగునీరు అందించాలనే లక్ష్యంతో అపర భగీరథుడు లాగా రాష్ట్రవ్యాప్తంగా ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నామన్నారు. రాష్ట్ర ఏర్పాటుతో తెలంగాణ సాగునీటి రంగాలలో నవ శంఖం ఆరంభమైంది అని, చారిత్రిక ప్రగతిని సాధిస్తూ దూసుకుపోతున్నది అన్నారు.

ప్రాజెక్టుల నిర్మాణం నిర్వహణలో నూతన వరవడికి శ్రీకారం చుట్టడం వల్ల ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టడమే కాకుండా అంతే స్థాయిలో సద్వినియోగం చేసుకుంటూ ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు. సీఎం కేసీఆర్ సాగునీటి రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు, ప్రాజెక్టులను నిర్మించి తెలంగాణ రాష్ట్రంలోని కోట్లాది ఎకరాలకు భూములకు సాగునీటి అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం జడ్పీటీసీ సూది రెడ్డి సులక్షణ , వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, సీఈ శ్రీనివాస్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వరరావు, డి ఈ లు శ్రీనివాస్, రాంబాబు, ఎంపీటీసీలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### సీతమ్మ సాగర్ బ్యారేజ్ పనులను సందర్శించిన రేగా.

**అశ్వాపురం, జూన్ 7, (టుడే న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం సాగునీటి దినోత్సవం సందర్భంగా మండలంలోని అమ్మగారిపల్లి వద్ద రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న సీతమ్మ సాగర్ బ్యారేజ్ ను ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతమ్మ సాగర్ బ్యారేజ్ పనులను త్వర త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు ,పార్టీ ముఖ్య నాయకులు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 11 న తెలంగాణ సాహిత్య దినోత్సవం వేడుకలను ఘనంగా జరుపుకోవాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పథి



**భువనగిరి, జూన్ 7, (వాయిస్ టుడే ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈ నెల 11 న "తెలంగాణ సాహిత్య దినోత్సవం" వేడుకలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పథి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేడుకలలో భాగంగా కవి సమ్మేళనం కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగాఈ నెల 11న ఆదివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మధ్యాహ్నం 3:00 గంటలకు కవి సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని,ఈ కవి సమ్మేళనంలో పాల్గొనే కవులు, కవయిత్రులు, సాహితీ వేత్తలు యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన వారై ఉండాలని, తెలుగు,ఉర్దూ కవులు అందరూ కవి సమ్మేళనంలో పాల్గొనవచ్చని తెలిపారు. కవితలు 20 నుంచి 25 పంక్తులకు మించకుండా ఉండాలన్నారు. " తెలంగాణ అస్తిత్వం,తెలంగాణ ప్రగతి " అనే కవితాంశంతో కవితలు ఉండాలన్నారు. కవులు పంపించే కవితలు ఇంతకుముందు దినపత్రికలు, కవితా సంపుటాలలో, అయా సామాజిక మాధ్యమాల్లో ప్రచురించబడి ఉండకూడదన్నారు. కవులు తమ కవితలను ఈ నెల 9 తేదీ సాయంత్రం 5.00 గంటల వరకు వాట్సాప్ నంబర్ 9948049864 (డాక్టర్ పోరెడ్డి రంగయ్య, జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు )కు, కవులు వాళ్ళ పేరు, చిరునామా, మొబైల్ నెంబర్ తో సహా పంపాలని కోరారు. కవులు తమ కవితలను పంపించేటప్పుడు వాట్సప్ లో టైప్ చేసి పంపాలని, లేదా స్పష్టంగా అర్థం అయ్యే విధంగా రాత పూర్వకంగా పంపాలని తెలిపారు. ఒక కవి లేదా కవయిత్రి ఒక కవితను మాత్రమే పంపించాలన్నారు.

## కవి సమ్మేళనం ప్రచార పోస్టర్ ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి




**వేములవాడ, జూన్ 7 (వాయిస్ టుడే):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పిబి శ్రీనివాస చారి, డిపిఆర్ఓ దశరథం లతో కలిసి తెలంగాణ సాహిత్య దినోత్సవం కవి సమ్మేళనం ప్రచార పోస్టర్ ను ఆవిష్కరించిన కలెక్టర్.

## కొండాపూర్ కాంగ్రెస్ పార్టీ కంచుకోటకు బీటలు



**జగిత్యాల ప్రతినిధి జూన్ 7, (వాయిస్ టుడే):** జగిత్యాల జిల్లా ఎండపెల్లి మండలం కొండాపూర్ గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ నుండి మాజీ సర్పంచ్ పర్షవేని మల్లేశం, మాజీ ఉపసర్పంచ్ జల్లెల్ల చంద్రయ్య తో పాటు 50 మంది కార్యకర్తలు బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై గ్రామ అభివృద్ధి కాంక్షించి ధర్మపురి క్యాంపు కార్యాలయంలో సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఏఎంసీ చైర్మన్ కృష్ణారెడ్డి,ఫ్యాక్స్ చైర్మన్ గూడా రామ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్, రైతుబంధు సమితి అధ్యక్షులు చుక్క శంకర్రావు, ఆలయ కమిటీ చైర్మన్ పదిరా నారాయణరావు, వెలగటూర్ మండల పార్టీ అధ్యక్షులు రామచంద్ర గౌడ్ నాయకులు పాల్గొన్నారు.

## జనశక్తి నక్సలైట్ల పేరుతో ప్రజలను బెదిరిస్తే కఠిన చర్యలు: డిఎస్పీ నాగేంద్రచారి



**వేములవాడ, జూన్ 7,(వాయిస్ టుడే):** వేములవాడకి చేందిన మనుకా కుంటయ్య, సిరిసిల్ల కి చెందిన పోకాల సాయి అనే ఇద్దరు వ్యక్తులు వేములవాడ కి చెందిన తిరుపతి అనే వ్యక్తికి ల్యాండ్ అమ్ముతానని 10లక్షలు తీసుకోనని అమ్మకుండా మోసాగించలనే ఉద్దేశ్యంతో ఆ ల్యాండ్ ని కుంటయ్య బిడ్డ పేరు మీద మార్చి తిరుపతికి అమ్మకుండా తన డబ్బులు తనకు ఇవ్వకుండా లేటు చేయగా డబ్బులు తిరిగి ఇవ్వండి అని ఆడిగిందకు తాము మాజీ జన శక్తి నక్సలైట్ల మని నువ్వే ఇంకా అదనంగా మాకే డబ్బుల ఇవ్వాలని గతంలో సుద్దాల ప్రభాకర్ రావుని చంపినమని,డబ్బులు అడుగుతే నిన్ను కూడా అదేవిధముగా చంపుతామని బెదిరించగా తిరుపతి వేములవాడ టౌన్ లో పిర్యాదు చేయగా, ఇద్దరు వ్యక్తులను రోజు అదుపులోకి తీసుకొని రిమాండ్ కి పంపమని డిఎస్పీ నాగేంద్రచారి తెలిపారు.జనశక్తి నక్సలైట్ల పేరుతో ప్రజలను భయబ్రాంతులకు గురిచేస్తూ డబ్బులు వసూలుకు పాల్పడే వారిపై,జనశక్తి పెరు మీద ఎవరైనా ఫోన్ కాల్ చేసి బెదిరిస్తే సమాచారం అందివ్వాలని వారి మిద కఠినమైన చర్యలు తీసుకుంటాము అని, ప్రజలు ఎవరు భయపడవద్దు అని అలాంటి సమాచారం ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్లో గాని జిల్లా పోలీస్ కార్యాలయంలో గాని సమాచార ఇస్తే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇలాంటి బాధితులు ఎవరైనా ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్లో,జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీకి సమాచారం అందివ్వలని అలాంటి వాళ్లపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



**అశ్వాపురం, జూన్ 7: (వాయిస్ టుడే న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మల్లెలమడుగు గ్రామానికి చెందిన బైరి ఈశ్వరరావు గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు . నిరుపేద కుటుంబానికి చెందిన బైరి ఈశ్వరరావు దశదిన కర్మల ఖర్చులకు నిమిత్తం బుధవారం అశ్వాపురం మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కమటం వెంకటేశ్వరరావు చేతుల మీదుగా రూ 7616 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల మున్నూరు కాపు యూత్ అధ్యక్షులు పర్వతనేని నరేష్, మండల కమిటీ సభ్యులు తోట వేణు, తదితరులు పాల్గొన్నారు.

# చెరువులు నిండు కుండల నీళ్లు ఉండడం అనేది ఒక అద్భుతం

## గత పాలకులు మాటలు చెప్పింద్రు తప్ప పని చేయలేదు: మంత్రి కొప్పుల



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 7, (వాయిస్ టుడే):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని ఈ రోజు ధర్మపురి ఎస్ హెచ్ గార్డెన్ లో నిర్వహించిన సాగునీటి దినోత్సవం కార్యక్రమానికి సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ , జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో ఇరిగేషన్ రంగంలో వాస్తవంగా తెలంగాణ రాక పూర్వం ఈ ప్రాంతం యొక్క పరిస్థితి ఇంత దయనీయంగా ఉండెను మనందరి కూడా తెలుసు నేను ఆనాడు కూడా శాసనసభ్యులు గా ఉండి నిరంతరం చూసినటు వంటి వ్యక్తిగా అనేక అనుభవాలు ఉన్నాయని మంత్రి గుర్తు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రధానంగా సాగునీరు లేక కరెంటు లేక వ్యవసాయం చేసే పరిస్థితి లేక అనేక మందికి భూములు జాగాలు ఉన్నప్పటికీ కూడా సకాలంలో నీళ్లు, కరెంట్ లేక వలసలు పోయిన పరిస్థితి, ఈ భూమి జాగలకు నమ్ముకుంటే బతుకడం కష్టం అని, ఇతర రాష్ట్రాల కు దేశాలకు బతుకు తెరువు కోసం పోదామని, ఒక్కొక్కరు ఊరు నుండి వందల కుటుంబాలు వలసలు పోయిన పరిస్థితిలో బలవంతంగా వ్యవసాయం చేసి పంట చేతికి రాక రైతులు ఆత్మహత్య చేసుకున్నటువంటి పరిస్థితి, అనేక రకాల ఇబ్బందులను ఎదుర్కొన్నాటువంటి పరిస్థితి నుండి ఈ రోజు తెలంగాణ రాష్ట్రంలో ఒక అద్భుతమైనటువంటి ఆవిష్కరణ చూస్తున్నాం. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయిన తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాకా, ఈ రోజు ఏ గ్రామానికి వెళ్లి చూసిన చెరువులు నిండు కుండల నీళ్లు ఉండడం అనేది అద్భుతంగా చెప్పుకోవచ్చు, అందుకే ఒక పని జరిగిందంటే దానికదే జరుగదు, ఆకాశం నుండి ఊడిపడదు, ఒక విజన్ ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి గా ఉంటేనే ఇలా జరుగుతుందని మంత్రి అన్నారు. 65 సంవత్సరాల పాటు మనల్ని పరిపాలనటువంటి నాయకులు, ఏనాడు కూడా సాగునీరు రంగంలో ఒక మంచి ప్రయత్నం చేసి, తెలంగాణ రాష్ట్రం ఉన్నటువంటి నీటి వనరులను రైతులకు అందించాలని గాని, ఇక్కడ ఉన్నటువంటి ఎడారి భూములకు సాగునీరు అందించి, ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలని ఏనాడు ఆలోచించలేదు. మాటలు చెప్పింద్రు తప్ప, పని జరగలేదు, కాని మన కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఈ రంగంలో అనేక అద్భుతాలు జరుగుతాయని మంత్రి తెలిపారు. ధర్మారం మండలం పత్తిపాక, కొత్తపల్లి, బొమ్మిరెడ్డి పల్లె, మల్లాపూర్ కావచ్చు, అక్కడ కూడా నీళ్ల గురించి చాలా ఇబ్బంది పడ్డారు, వచ్చే అటువంటి కొద్ది సమయంలో ప్రాజెక్టులు పూర్తి చేసి, శాశ్వతంగా తరతరాలుగా నీళ్లు ఉండే అటువంటి పరిస్థితులని చేయబోతున్నాము. అందుకే ధర్మపురి నియోజకవర్గంలో 2014 పూర్వం తక్కువ ఆయకట్టు ఉండేది, సాగు లోకి రావాల్సిన భూమి 1లక్ష 32 వేల 886 ఎకరాలు ఉంటే ఇప్పటికే మనం దాదాపు 1 లక్ష 26 వేల ఎకరాలకు నీళ్లను అందిస్తున్నాము, ఇంకొక్క 3 వేల ఎకరాల కోసం పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టు పూర్తి అయితే ఈ మిగిలిన ఎకరాలకు కూడా నీళ్లు ఇచ్చుకుంటాం, నూటికి నూరు శాతం అంటే ఒక రెండు శాతం మాత్రం అంటే 1259 ఎకరాలు మాత్రం వ్యవసాయానికి అనుకూలంగా రాని భూమి ఉంది. ఈ భూమిని వదిలేస్తే 92 శాతం మొత్తం భూమిని సాగులోకి తీసుకురా గలిగినం. ఇది మన ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఘనతే అని మంత్రి అన్నారు.

అనంతరం సాగునీరు రంగంలో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు మంత్రి శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ ఛైర్మన్ ఎల్లాల శ్రీకాంత్, మున్సిపాల్ చైర్ పర్సన్ సంగి సత్తెమ్మ, జెడ్పీటీసీ లు, బాదినేని రాజేందర్, బత్తిని అరుణ, రైతు బంధు సమితి సభ్యులు సౌళ్ళ భీమయ్య వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయ్యోరి రాజేష్, అడిషనల్ కలెక్టర్ లత, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్

**హనుమ కొండ, (వాయిస్ టుడే):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు మయిరి గార్డెన్స్ లో నీటిపారుదల శాఖ నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్

ఈ సదర్భంగా చీఫ్ విప్ వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కాకతీయుల స్ఫూర్తితోనే మిషన్ కాకతీయ తెలంగాణలో సాగును పండుగ చేసింది సీఎం కేసీఆర్ కాకతీయలో భాగంగా 46వేల చెరువులకు పునరుజ్జీవం. కోటి ఎకరాల మాగాణీ కల సహకారం అయింది. సాగు పండుగ అయిందంటే నీటిపారుదల శాఖే కారణం .ఉమ్మడి జిల్లా సాగునీరు తాగునీరు కోసమే దేవాదుల ప్రాజెక్టు. దేవాదుల మూడో స్టేజ్ పనులు దాదాపు పూర్తి కావచ్చాయి. తెలంగాణ వచ్చాకే దేవాదుల ప్రాజెక్టుకు అధిక నిధులు. నేడు కాకతీయ కెనాల్ లో 365 రోజులు నీళ్లు పారుతున్నాయి. ప్రపంచంలోనే అతిపెద్దదైన లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం మన ఉమ్మడి జిల్లాలో ఉండడ%శీ% మనకు వరం. కాళేశ్వరం నీళ్లతో పాకాల, లక్నవరం, ధర్మసాగర్ రిజర్వాయర్లను నింపుతున్నం. తాగునీటి రంగంలో తెలంగాణ అభివృద్ధిలో స్వర్గీయ విద్యాసాగర్ సార్ కృషి మరువలేనిది. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్ గారు, మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి గారు, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి గారు, కార్పొరేటర్ మానస రాంప్రసాద్, రిటైర్డ్ ఇరిగేషన్ సిఈ వీరయ్య, రిటైర్డ్ ఇరిగేషన్ ఈఈ భద్రయ్య, రిటైర్డ్ ఇరిగేషన్ డిఈఈ నర్సయ్య, ఈఈ సీతారాం, డిఈ కిరణ్ మరియు తదితరులు పాల్గొన్నారు..

## మహిళా రెజ్లర్ల లైగింక వేధింపులకు పాల్పడుతున్న బిజెపి ఎంపి బ్రిడ్జ్ భూషణ్ శరన్ సింగ్‌ను తక్షణమే అరెస్ట్ భర్తరఫ్ చెయ్యాలి

మాలోతు సాగర్ సీఐటీయూ వరంగల్ జిల్లా అధ్యక్షులు




**వరంగల్, (వాయిస్ టుడే):** వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండల్ రంగశాయిపేట ఏరియా కమిటీ సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) ఏరియా కార్యదర్శి గణేపాక ఓదెలు అధ్యక్షతన ఆధ్వర్యంలో నిరసన చేస్తు రెజ్లర్లకు సంఘీభావంగా కేంద్రానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు మరియు నిందితులు, రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ నిరసన కార్యక్రమనికి ముఖ్య అదితి గా వరంగల్ జిల్లా అధ్యక్షులు మాలోతు సాగర్ హాజరై మాట్లాడుతూ.. ఢిల్లీలో రెజ్లర్లు చాలా కాలంగా ధర్నాలు చేస్తున్నా ఇప్పటి వరకు న్యాయం జరగలేదన్నారు. జాతీయ, అంతర్జాతీయ క్రీడా కార్యక్రమాలకు సిద్ధమవుతున్న తరుణంలో, తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితులు స్వేచ్ఛగా తిరుగుతున్నప్పుడు నిరసనలు తప్ప మరో ప్రత్యామ్నాయం లేదు అన్నారు. కేంద్ర క్రీడా మంత్రి అనురాగ్ ఠాకూర్ ఈ విషయంలో జోక్యం చేసుకోవాలి. విచారణ కమిటీ సమర్పించిన నివేదికను కూడా బహిర్గతం చేయలేదు అని అన్నారు నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని, డబ్ల్యూఎఫ్ఐ చీఫ్ పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు ఈ కార్యక్రమం లో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సాంబమూర్తి సీఐటీయూ జిల్లా కమిటీ నాయకులు కూన రాధికా రంగశాయపేట ఏరియా కమిటీ కో కన్వీనర్స్ గజ్జ చందు శాగంటి ప్రభాకర్ మరియు గోళ్లేనా సంపత్ సింగారపు ప్రకాష్ విజయ్ కమిటీ సభ్యులు సోషల్ మీడియా ఉపాధ్యక్షులు ఇసెంపెల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కత్తి కార్తిక గౌడ్ ఆదేశాల మేరకు ఆర్థిక సహాయం



**దుబ్బాక (వాయిస్ టుడే):** సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పోతారం గ్రామంలో నిరుపేద కుటుంబం సూకురి స్వామి, పెంటవ్వల కూతురు సుమలత వివాహము జరగనుంది కావున ఈ విషయాన్ని తెలుసుకున్న కత్తి కార్తిక గౌడ్ ఆదేశాల మేరకు ఆర్థిక సహాయం అందజేయడం జరి గింది. ఈ కార్యక్రమంలో కొత్త దేవి రెడ్డి (బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ దుబ్బాక) నాగరాజు, సామయ్య, చిన్నయ్య , ఐరన్ సాయి తేజ గౌడ్, తదితరులు పాల్గొన్నారు..



## అభివృద్ధి పనులను ప్రారంభానికి సిద్ధంగా ఉంచాలి

ఫుట్ పాత్ నిర్మాణంలో జాప్యంపై అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**వేములవాడ,జూన్ 7 (వాయిస్ టుడే):** వేములవాడ పట్టణంలో మున్సిపల్, ఇంజనీరింగ్ విభాగాల అధికారులతో కలిసి పట్టణంలో ప్రగతిలో ఉన్న పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. నంది కమాన్ జంక్షన్ అభివృద్ధి పనులను, ప్లాజా, డివైడర్ల విస్తరణ, సెంట్రల్ లైటింగ్, గ్రీనరీ సుందరీకరణ పనులను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పరిశీలించారు. అనంతరం మినీ స్టేడియం పనులను పరిశీలించి, నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. నిర్మాణ తుది దశలో ఉన్న బయోగ్యాస్ నిర్మాణ ప్లాంట్ పనులను కలెక్టర్ పరిశీలించారు. ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. 1 కోటి 98 లక్షల రూపాయలతో చేపడుతున్న మూలవాగు బండ్ సుందరీకరణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, బ్రిడ్జి నుండి వైకుంఠధామం వైపు 330 మీటర్ల మేర నిర్మిస్తున్న బండ్ సుందరీకరణ పనులను ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. 94 లక్షల రూపాయలతో కోరుట్ల బస్టాండ్ నుండి మల్లారం జంక్షన్ వరకు, 1 కోటి 43 లక్షల రూపాయలతో కోరుట్ల బస్టాండ్ నుండి భీమేశ్వర గార్డెన్స్ వరకు చేపడుతున్న ఫుట్ పాత్ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఫుట్ పాత్ నిర్మాణంలో ఎందుకు జాప్యం అవుతుందని సంబంధింత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మన బస్తీ – మన బడి కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్, జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో చేపడుతున్న అభివృద్ధి పనులను కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చేపడుతున్న పనులను పరిశీలించారు. ప్లే గ్రౌండ్, ప్లే ఐటమ్స్, కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, అదనపు తరగతి గదులు, విద్యార్థుల కోసం అన్ని మౌలిక వసతులు, సదుపాయాలు కల్పించి పాఠశాలలను మోడల్ పాఠశాలలుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్మాణం పూర్తయిన వెజ్ మార్కెట్ భవనాన్ని ప్రారంభానికి సిద్ధంగా ఉంచాలన్నారు. వేములవాడ ఆలయ గుడి చెరువు ప్రాంగణంలో చేపట్టనున్న శివార్చన స్టేజీ నిర్మాణ పనులను సాధ్యమైనంత త్వరగా ప్రారంభించాలని, సెప్టెంబర్ లోగా స్టేజీ నిర్మాణం పూర్తయ్యేలా ప్రణాళికాబద్ధంగా పనులు చేపట్టాలని ఆదేశించారు.

శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం నుండి జగిత్యాల బస్టాండ్ వరకు చేపట్టిన రోడ్ విస్తరణ పనులను, వేములవాడ గుడి చెరువు మిని ట్యాంక్ బండ్ ను పరిశీలించి, సుందరీకరణ, అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టాలని అన్నారు. క్షేత్ర పర్యటనలో కలెక్టర్ వెంట టీఎస్ఈడబ్ల్యూఐడీసీ ఈఈ విరూపాక్ష, పబ్లిక్ హెల్త్ ఈఈ సంపత్, మున్సిపల్ కమీషనర్ అన్వేష్, డీఈ తిరుపతి, ఏఈ నరసింహ, నర్మద, తదితరులు ఉన్నారు.

# వేములవాడ నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తాం



ఎమ్మెల్యే రమేష్ బాబు

**వేములవాడ, జూన్ 7, (వాయిస్ టుడే):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నేడు సాగునీటి దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు వేములవాడ నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరు అందించబోతున్నాం ఇప్పటికే 2017 నుండే ఎల్లంపల్లి ద్వారా 55వేల ఎకరాలకు వేములవాడ, చెందుర్తి, రుద్ర%శీ%గి వరకు సాగునీరు అందిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. కొనరావుపేట మండలం అత్యంత కరువు ప్రాంతం వేలాదిమంది పోరాటాలు చేసిన తర్వాత తెలంగాణ వచ్చిన తరువాత ఆకాంక్ష నెరవేరడం అనేది చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు. మా తండ్రి రాజేశ్వర్ రావు చిరకాల కోరిక నిమ్మపల్లి ప్రాజెక్టు కొరకు 100 రోజులు పాదయాత్ర చేసారని అన్నారు. కానీ ఆరోజుల్లో 2,500 ఎకరాలు స్థిరీకరణ చేయడం అనేది మాములు విషయం కాదు అని త్వరలోనే నిమ్మపల్లి ప్రాజెక్ట్ కూడా పూర్తి కాబోతున్నదని అన్నారు. రానున్న రోజుల్లో కొనరావుపేట మండలం ఒక్క వేములవాడ నియోజకవర్గానికే కాదు సిరిసిల్ల నియోజకవర్గానికి కూడా సాగునీరు అందించబోతున్నదని అన్నారు. ఇప్పుడు కాళేశ్వరం అంత పెద్ద ప్రోజెక్టు అప్పట్లో 1969 నుండి 1971వరకు సిరిసిల్ల పాత తాలూకా లో ప్రతీ గ్రామానికి కరెంట్ ఇవ్వాలనే ఉద్దేశంతో 170 కోట్లతో సెస్ ప్రోజెక్టు ఇక్కడకు రావడం అనేది దేశమే అబ్బురపడే విషయం అని విప్లవాత్మకమైన మార్పులు ఈ గడ్డపైన జరిగాయని అన్నారు. కథలాపూర్, భీమారం, మేడిపల్లి మండలాలకు 100 కిలోమీటర్లు ఉన్న వరదకాలువ ను రిజర్వాయర్ గా మార్చుకొని ఓ.టిలు పెట్టుకొని 18 వేల ఎకరాలు స్థిరీకరణ చేసుకున్నామని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గారు కలికోట సూరమ్మ ప్రాజెక్ట్ కు మంజూరు తెలిపారని 8 నెలల్లో పూర్తి చేయడానికి ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని అన్నారు. ఇప్పుడు నీటి లభ్యత కాదు సమస్య నీటిని ఓడిసిపట్టి భవిష్యత్తు కొరకు ఉపయోగించుకోవాలనే సవాల్ మన ముందు ఉన్నది. వేల కోట్లు పెట్టి కరెంట్ కొంటున్నామని నీటిని ఓడిసిపట్టి కరెంట్ ఆదా చేస్తే కోట్ల భారం తగ్గుతుందని అన్నారు. రానున్న రోజుల్లో ఉపాధి కోల్పోయిన అర్బన్ మండలానికి దళితబంధు ద్వారా 100 యూనిట్లు మంజూరు చేస్తామని అంతేకాకుండా రాబోయే బి.సి బంధు లో కూడా సింహభాగం వేస్తామని మంత్రి కేటీఆర్ దృష్టి తీసుకెళ్లామని అన్నారు. అడిషనల్ కలెక్టర్ కిమ్యా నాయక్, మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి, జెడ్.పి.టి.సీలు మ్యాకల రవి, నాగం భూమయ్య, గట్ల మీణయ్య , యేష వాణి, ఎం.పి.పిలు దోనకంటి ఉమాదేవి, జవ్వాజి రేవతి, గంగం స్వరూప, చంద్రయ్య గౌడ్, భైరగోని లావణ్య , సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, డైరెక్టర్లు ఆకుల దేవరాజం, పొన్నాల శ్రీనివాసరావు, రేగులపాటి హరి చారన్ రావు, ఆకుల గంగారాం, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ నాయకత్వనా బ్రహ్మాండంగా అభివృద్ధి కేసీఆర్ సర్కారు

సాగునీరు,త్రాగునీరు గోసలు తీర్చిన్రు
-ప్రజలందరూ కేసీఆర్ వెంట నిలబడాలి
ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



**వరంగల్, (వాయిస్ టుడే):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో బాగంగా నేడు తెలంగాణ సాగునీటి దినోత్సవం కార్యక్రమం ఆటోనగర్ లక్ష్మీగార్డెన్స్‌లో జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరవగ డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్,ఆర్డీవో మహేందర్, కార్పొరేటర్లు కావటి కవిత రాజు యాదవ్, దిడ్డి కుమారస్వామి, భోగి సువర్ణ సురేష్,సురేష్ జోషి,మాజీ కార్పొరేటర్ యేలుగం సత్యనారాయణ, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...

తెలంగాణ రాకముందు పరిస్థితి ఎట్లా ఉంది నేడు ఎట్లా ఉంది అని మన కళ్ళముందు కనపడుతుంది. నాడు నీటి కోసం గోసలు పడ్డాం...పంటలకు నీరు లేక ఒక్క పంట పండించడానికి రైతు అల్లాడి పోయేవారు కానీ నేడు ఎంత గొప్పగా నీరు అందుతున్నది అనేది మనకందరికీ తెలుసు. తూర్పు నియోజకవర్గంలో 575కోట్లతో ఇంటింటికి నల్లా ఇవ్వడం జరిగింది. సాగునీటి ద్వారా 10కోట్లతో వడ్డేపల్లి,కొత్తపేట,గుండు చెరువు, ఉర్సు, బెస్తం చెరువులు అభివృద్ధి చేసాం,మరికొన్ని చేస్తున్నాం. చెరువుల పునరుద్దరణ జరిగితే అన్ని కాలాలలో నీళ్లు సమృద్ధిగా ప్రజలకు అందుతాయి అనే గొప్ప ఆలోచనతో మిషన్ కాకతీయ కార్యక్రమాన్ని చేపట్టి నేడు ఆ ఫలితాలను పొందుతున్నాం. మనిషిని నిత్యం అన్నం లేకపోయినా ఉంటాడేమో కానీ నీరు లేకుండా ఉండలేరు. కేసీఆర్ రాబోయే రోజుల్లో నీటి అవసరాన్ని బట్టి కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి తెలంగాణలో మూడు పంటలకు నీరు అందించి తెలంగాణను అన్నపూర్ణగా మార్చారు. ఎస్సారెస్పీలో వచ్చే నీటిని గతంలో మన నియోజకవర్గానికి త్రాగునీరుగా వాడుకునే వారు నేడు త్రాగు నీరు సమస్య తీరింది నేడు అదే ఎస్సారెస్పీ నీటిని సాగు నేరుగా వాడుకుంటున్నాం బ్రహ్మాండంగా పంటలు పండిస్తున్నారు. చెరువుల పునరుద్దరణ,మంచి నీరు అందించడం అనేది కేసీఆర్ నాయకత్వనా సాధ్యమైంది తప్ప గతపాలకులకు చేతకాలేదు. గతంలో మనకు మూడు రోజులు ఒకసారి నీళ్లు వచ్చేవి నేడు ఆ దుస్థితి లేదు. మిషన్ భగీరద ద్వారా రూపాయి నల్లా ఇచ్చిన చరిత్ర కేవలం కేసీఆర్ ది. తెలంగాణ ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా కేసీఆర్ నాయకత్వన నడుస్తున్నాం. తెలంగాణ ప్రభుత్వం మత్స కారులకు చేప పిల్లలలను అందిస్తున్నారు. చెరువు మీద ఆధారపడిన ప్రతి ఒక్కరికి కేసీఆర్ తెలంగాణ ప్రభుత్వం బాసటగా నిలుస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వంలో చిన్న వడ్డే పల్లి చెరువును,కొత్త చెరువును కబ్జా చేశారు. కేసీఆర్ అన్ని రకాలుగా సబ్బండవర్గాలను ఆదుకుంటున్నారు. సంక్షేమంలో ఆసరా,కేసీఆర్ కిట్,చేప పిల్లలు,గోర్లు ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందించి ప్రజలను కడుపులో పెట్టుకొని చూస్కుంటున్న మహా నాయకుడు కేసీఆర్. తిన్న రేవును తలవాలంటరు కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలు యాదిపెట్టుకొని కేసీఆర్ వెంట నిలబడాలి. నియోజకవర్గ ప్రజలకు అతి త్వరలో డబల్ బెడ్ రూమ్ అందిస్తాం. దళిత బంధు 1100వందల మంది ఇస్తాం. గృహలక్ష్మి పథకం ద్వారా నిరుపేద ప్రజలకు 3లక్షల రూపాయలు అందించబోతున్నాం. పేద ప్రజలకు ఎం కావాలో కేసీఆర్ తెలుసు. తెలంగాణ ప్రభుత్వం,కేసీఆర్ ఎవ్వరు మరవద్దు ఆయన వెంట నిలబడి చేసిన ప్రగతిని సంక్షేమాన్ని వివరించాలి.